WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం 31 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 213
పేజీలు: 08 | వెల: రూ.2:00



## నిండుకుండలా నాగార్జునసాగర్

### 26 గేట్లు ఎత్తి నీటి విడుదల

నాగార్జునసాగర్,జూలై30(సాక్ష్యం): నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం కూడా మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌లోకి ఇన్ ప్లో 1,68,988 క్యూసెక్కులు, ఔట్ ఎ÷-లో 3,13,016 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి

మిగతా 2 లో..



## ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

ఖమ్మం,జూలై30(సాక్ష్యం): రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న

మిగతా 2 లో..

# విరుచుకుపడింది



# రష్యాలో భారీ భూకంపం

- రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదు
- సునామీ హెచ్చరికల జారీ
- రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం
- అత్యవసర హెచ్చరికలు జారీ
- సైరన్ల మోతతో వీధుల్లోకి వచ్చిన జనం
- రష్యా సునామీతో ప్రపంచ దేశాల అప్రమత్తం
- జపాన్ తీరంతో పాటు, అమెరికాలోనూ ప్రభావం
- ప్రజలను అప్రమత్తం చేసిన ఆయాన దేశాలు
- సముద్ర తీరంలో ఎగిసి పడుతున్న రాకాసి అలలు
- చైనాలోనూ వాతావరణ బీభత్సం.. భారీగా వర్షాలు

మాస్కో,జూలై30(సాక్ష్యం): రష్యాలో భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైనది. రష్యా తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 2011లో సంభవించిన తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని రష్యా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. భూకంపనాలకు ప్రజలు భయాందోళనతో వీధుల్లోకి పరుగులు తీశారు. ఇళ్లలోని క్యాబినెట్‌లు కూలిపోవడం, అద్దాలు విరిగిపోవడం, రోడ్లపై నిలిపిన కార్లు ఊగడం వంటి సిసి టివి ఫుటేజీలు విడుదల అయ్యాయి. ఈ నెలలో

మిగతా 2 లో..

## సునామీ హెచ్చరికలతో భారత్ అప్రమత్తం

- అమెరికా తీర ప్రాంత ప్రజలకు హెచ్చిరకలు
- స్థానిక అధికారుల సూచనలు పాటించాలని ఆదేశం
- ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్న ట్రంప్

న్యూయార్క్,జూలై30(సాక్ష్యం): రష్యాలో బుధవారం ఉదయం భారీ భూకంపం సంభవించడంతో రష్యా, జపాన్‌తో పాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీర ప్రాంతాలను సునామీ తాకింది. ఈ నేపథ్యంలో అమెరికాలోని భారత కాన్సులేట్ జనరల్ అప్రమత్తమైంది. ప్రజలంతా అవసరమైన

మిగతా 2 లో..



## నిస్సార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

### నింగిలోకి దూసుకెళ్లిన ఉమ్మడి ఉపగ్రహం

శ్రీహరికోట,జూలై30(సాక్ష్యం): ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన ' నిస్సార్ ' శాటిలైట్ నింగిలోకి దూసుకువెళ్లింది. బుధవారం శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి జీఎస్ఎల్‌వి -ఎఫ్ 16 వాహక నౌక ఈ శాటిలైట్‌ను నింగిలోకి తీసుకువెళ్లింది. మరో 18నిమిషాల తర్వాత సూర్య అనువర్తిత కక్ష్యలోకి ప్రవేశించనుంది. భూమి కదలికలను నిశితంగా పరిశీలించేందుకు సుమారు రూ.11,200కోట్ల వ్యయంతో ఇస్రో,

మిగతా 2 లో..

# ట్రంప్ సుంకాల దాడి

## భారత్‌పై 25 శాతం విధిస్తున్నట్లు వెల్లడి

వాషింగ్టన్,జూలై30(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టు నెగ్గించుకున్నాడు. భారత్‌పై సుంకాల చర్యలకు ఉపక్రమించారు. మన దేశ వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తున్నట్లు- ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు- చెప్పారు. అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్నారు. భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా ఉన్నందున వారితో పరిమిత స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. ఏ దేశంలో లేని విధంగా వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయి. రష్యా నుంచి



భారీ స్థాయిలో సైనిక ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్‌పై దాడులను ప్రపంచమంతా ఖండిస్తోంది. భారత్, చైనాలు మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటు-న్నాయి. అందుకే భారత్‌పై 25శాతం సుంకాలు అదనంగా పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయని 'ట్రూత్ సోషల్' వేదికగా ప్రకటించారు. ఇటీవల భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించిన ట్రంప్.. ఆగస్టు 1ని డెడ్‌లైన్‌గా విధించిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించి ఏప్రిల్‌లోనే ప్రకటన చేసినప్పటికీ.. చర్చల కోసం వీటి అమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో ఇటీ-వల స్కాట్లాండ్ పర్యటన సందర్భంగా మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్ సుంకాలు విధిస్తోందని, అలా చేయడం తగదన్నారు.

# ముందే సవాల్ చేయాల్సింది కదా?

- నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై సుప్రీం ఆగ్రహం
- తప్పు లేకుంటే ముందే ఎందుకు స్పందించలేదని ప్రశ్న

న్యూఢిల్లీ,జూలై30(సాక్ష్యం): నోట్ల కట్టల వ్యవహారం కేసు జస్టిస్ యశ్వంత్ వర్మను వెంటాడుతోంది. ఇక త్రిసభ్య విచారణ కమిటీ- ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. నోట్ల కట్టలు



వర్మవిగా కమిటీ- తేల్చింది. అయితే కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.వర్మ తరఫున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని.. రాజ్యంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు

మిగతా 2 లో..

## చైనా కొత్త గురు రాహుల్

- ఆయనకు మనకన్నా..చైనాపైనే నమ్మకం
- లోక్‌సభలో జై శంకర్ ఘాటు విమర్శలు
- సింధు జలాల నిలిపివేత యదాతథం
- పాక్ ఉగ్రవాదాన్ని వదిలే వరకు అమలు చేస్తాం
- రాజ్యసభలో కేంద్రమంత్రి జైశంకర్ స్పష్టీకరణ



న్యూఢిల్లీ,జూలై30(సాక్ష్యం): అధికార, ప్రతిపక్ష పార్టీల మాటల యుద్ధంతో పార్లమెంట్ సమావేశాలు చాలా వాడి వేడీగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బుధవారం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ ను కొత్త చైనా గురువు అంటూ పరోక్ష దాడి చేశారు. లోక్ సభలో మాట్లాడుతూ రాహుల్ గాంధీని విమర్శించారు. డోక్లాం సంక్షోభం వంటి కీలక సమయాల్లో భారత ప్రభుత్వం

మిగతా 3 లో..



# మరో కొత్త డిస్కమ్

- కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్,జూలై30(సాక్ష్యం): రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు- చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్లు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు.

మిగతా 3 లో..

## సీఎం రేవంత్‌తో మీనాక్షి భేటీ

### పాదయాత్రతో పాటు పలు అంశాలపై చర్చ

హైదరాబాద్,జూలై30(సాక్ష్యం): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు- సుదీర్ఘంగా చర్చించారు. 31వ తేదీ నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు- 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై- ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు.

మిగతా 3 లో..

## కాశ్మీర్‌లో మరో ఇద్దరు ఉగ్రవాదుల హతం

శ్రీనగర్,జూలై30(సాక్ష్యం): జమ్ముకశ్మీర్ లోని పూంచ్ ప్రాంతంలో బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హతమార్చిన రోజుల వ్యవధి లోనే ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం గమనార్హం. ఈ ఆపరేషన్‌కు శివశక్తి అని కోడ్ పేరు పెట్టారు. ఎదురు కాల్పుల్లో మృతి చెందినవారిని లష్కరే

మిగతా 2 లో..

## బెట్టింగ్ యాప్‌ల కేసు

### ఈడీ విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్

హైదరాబాద్,జూలై30(సాక్ష్యం): బెట్టింగ్ యాప్‌ల కేసులో ఈడీ విచారణకు సినీనటుడు ప్రకాష్‌రాజ్ హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగినట్లు- ఈడీ అనుమానిస్తోంది. నిందితులుగా ఉన్న పలువురు సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు ప్రకాశ్ రాజ్ వచ్చారు. రానా జులై 23న విచారణకు రావాలని గతంలో ఈడీ నోటీసు ఇవ్వగా... ఆయన

మిగతా 2 లో..

## ఈడీ అదుపులో తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్

- హైదరాబాద్‌లో పలుచోట్ల ఈడీ దాడులు
- సోదాల్లో భారీగా నగదు పట్టివేత
- గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు



హైదరాబాద్,జూలై30(సాక్ష్యం): మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్‌ను ఈడీ అదుపులోకి తీసుకుంది. కళ్యాణ్ ఇంట్లో సోదాలు అనంతరం నేరుగా ఈడీ కార్యాలయానికి తీసుకొచ్చారు. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, కాంట్రాక్టర్ మొయినుద్దీన్ తోకలిసి అక్రమాలకు పాల్పడినట్లు- తేల్చారు. రూ. 700 కోట్లు- స్కామ్ జరగడంతో మనీ లాండరింగ్ కోణంలో విచారణ చేస్తున్నారు. ఈడీ కార్యాలయంలో కళ్యాణ్‌ను ప్రస్తుతం విచారిస్తున్నారు.మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్ ఇంట్లో ఈడీ సోదాలు కొనసాగాయి. కళ్యాణ్

మిగతా 2 లో..

## భారీ వర్షాలతో అమర్‌నాథ్ యాత్రకు అంతరాయం

శ్రీనగర్,జూలై30(సాక్ష్యం): కశ్మీర్‌లో భారీ వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే పహల్గాం, బల్తాల్ రూట్లను బుధవారం అధికారులు రద్దు చేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా జమ్ము నుంచి యాత్రకు వెళ్లే మార్గాన్ని కూడా గురువారం రద్దు చేయనున్నట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నందున బల్తాల్,

మిగతా 2 లో..

# సంపాదకీయం

## భవిష్యత్ సోలార్ విద్యుత్‌దే !

ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గుతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాలను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ -వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరిశ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈయూనిట్ సామార్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరిశ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్‌ను తయారు చేయనున్నారు. దీని వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

## సునామీ హెచ్చరికలతో భారత్ అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.సునామీ ముప్పును శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. కాలిఫోర్నియా, హవాయితో పాటు అమెరికా పశ్చిమ తీర రాష్ట్రాల్లో నివసిస్తున్న భారత పౌరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. అమెరికా అధికారులు జారీ చేసే అలర్ట్‌లను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పాటించాలి. సునామీ హెచ్చరికలు జారీ అయితే.. వెంటనే ఎత్తైన ప్రాంతాలకు తరలి వెళ్లండి. తీర ప్రాంతాలకు దూరంగా ఉండండి. అత్యవసర పరిస్థితికి సిద్ధమవ్వండి. మీ ఎలక్ట్రానిక్ పరికరాలకు ఛార్జింగ్ ఉండేలా చూసుకోండి. సాయం కోసం ఎమర్జెన్సీ నంబర్లను సంప్రదించండని కాన్సులేట్ జనరల్ 'ఎక్స్' ఖాతాలో వెల్లడించింది. మరోవైపు, తాజా పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. పసిఫిక్ మహా సముద్రంలో భారీ భూకంపం కారణంగా హవాయి ప్రాంతానికి సునామీ అలర్ట్ జారీ అయ్యింది. అమెరికాలోని పసిఫిక్ తీర ప్రాంతాలకూ ముప్పు పొంచి ఉంది. ప్రజలంతా ధైర్యంగా ఉండండి. సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లండి. అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు పాటించండని అధ్యక్షుడు సూచించారు. రష్యా తీర ప్రాంతమైన పెట్రోపావ్లోవ్స్క్-కామ్చాట్‌స్కీ లో బుధవారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 8.8గా నమోదైంది. దీంతో రష్యాలోని కురిల్ దీవులు, జపాన్ దీవులను సునామీ తాకింది. రాకసి అలలు భారీగా ఎగసిపడుతున్నాయి. భూకంపం కారణంగా అనేక భవనాలు కొన్ని నిమిషాల పాటు- కదిలాయి. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. మరోవైపు, సునామీ నేపథ్యంలో ఇప్పటికే పలు తీర ప్రాంతాలను వరద ముంచెత్తినట్లు- తెలుస్తోంది. ఆయా ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

# విరుచుకుపడింది

మొదటిపేజీ తరువాయి..



రష్యాలో అనేక భూకంపాలు సంభవించాయి. జూలై 20న రష్యాలో ఒక గంటలోపు ఐదు భూకంపాలు సంభవించాయి. భూకంప తీవ్రతకు పసిఫిక్ మహాసముద్ర తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. తూర్పు జపాన్ లో రైల్వే సర్వీసులు నిలిపివేశారు. అమెరికా, ఫిలిపీన్స్, ఈక్విడార్ లకు సునామి హెచ్చరికలు జారీ చేశారు. కాలిఫోర్నియా నుంచి వాషింగ్టన్ వర్క్ సముద్ర తీర ప్రాంతాల్లో అలర్ట్ జారీ చేశారు. యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప వార్తలను ధృవీకరించింది. భూకంపం వలన ఆయా దేశాల ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగింది. రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామీ తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్-కామ్చాట్‌స్కీ నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్‌స్కీ ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు- వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటుచేసినట్లు- జపాన్ ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రకంపనలకు సంబంధించిన తీవ్రతను తెలిపే వీడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం రావడం 2011 తర్వాత మళ్లీ ఇప్పుడే. సునామీ హెచ్చరిక సైరన్లు మోగడంతో భయాందోళనకు గురైన ప్రజలు నివాస ప్రాంతాలను వీడుతున్నారు. స్థానిక గవర్నర్ వాలెరీ లిమారెంకో ప్రకారం.. సునామీ మొదట రష్యాలోని కురిల్ దీవులలోని ప్రధాన స్థావరమైన సెవెరో-కురిల్స్క్ తీర ప్రాంతాన్ని తాకింది. ఇక్కడి ఓడరేవు మునిగిపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 2వేల మంది ప్రజలు నివసిస్తున్నారని రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలిపింది. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు- వెల్లడించింది. సఖాలిన్ ద్వీపంలోని నివాసితులను ఖాళీ చేస్తున్నామని, అత్యవసర సేవలు పూర్తిసామర్థ్యంతో పనిచేస్తున్నాయని స్థానిక రష్యన్ అధికారి తెలిపారు. ఇక, సునామీ కారణంగా జపాన్‌లో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడుతున్నాయని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఎవరూ సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరికలు చేసింది. రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించడంతో దీని ప్రభావంతో రష్యా, జపాన్ తీర ప్రాంతాలను సునామీ తాకింది. పలుచోట్ల రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. వీటితో పాటు- ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, దీవులకు సునామీ ముప్పు పొంచి ఉంది. అమెరికాలోని ద్వీప రాష్ట్రం హవాయి మొత్తానికి సునామీ హెచ్చరిక జారీ అయింది. అలలు ఆరు అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతున్నాయి. రాష్ట్రం మొత్తం సునామీ సైరన్లు వినిపించాయి. దాంతో పర్యాటకులు, స్థానికులు తమ స్వస్థలాలను వీడి ఎత్తైన ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఒక్కసారిగా రాష్ట్ర ప్రజలంతా తరలుతుండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లన్నీ కారులతో బారులు తీరాయి. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక అలస్కాలోని కొన్ని ప్రాంతాలను అమెరికా వాతావరణ విభాగం అప్రమత్తం చేసింది. అమెరికా వాతావరణ విభాగం కీలక హెచ్చరిక జారీ చేసింది. సునామీ తీవ్రతను తేలిగ్గా తీసుకోవద్దని, ఫొటోల కోసం తీరానికి వెళ్లొద్దని చెప్పింది. ఒక్క అలతో సునామీ రాదని, అలలు పెద్దసంఖ్యలో వస్తాయని, సముద్రం నుంచి తీరానికి వచ్చే నీటి పరిమాణం భారీగా ఉంటుందని వెల్లడించింది. ఇదిలాఉంటే.. జపాన్ తీర ప్రాంతంలోని 9 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. చైనాకు ఈ ప్రకృతి విపత్తు ముప్పు పొంచి ఉంది. సునామీనే కాకుండా సైక్లోన్ ప్రమాదమూ ఉంది. దాంతో షాంఘైలోని 28 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలు, బోట్ సర్వీసులను నిలిపివేశారు. ప్రస్తుతం తూర్పు చైనాలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్నాయి. రష్యాలో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా దాంతోపాటు- చుట్టు-పక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకు పడ్డాయి. అలలు తాకిన దీవుల్లో రష్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ సునామీ వల్ల ఆయా ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి.



## నిండుకుండలా నాగార్జునసాగర్

మొదటిపేజీ తరువాయి..

నీటిమట్టం 590 అడుగులకు కాగా.. ప్రస్తుతం 586.5 అడుగులు ఉంది. నీటి నిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 302.91 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దీంతో సాగర్‌కు పర్యాటకుల రాక పెరుగుతోంది. ఇప్పటికే మంత్రులు ఉత్తమ్ తదితరులు పూజలు నిర్వహించి సాగర్ గేట్లు ఎత్తారు.

## ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

మొదటిపేజీ తరువాయి..

రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ-శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకులా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.



## కాశ్మీర్‌లో మరో ఇద్దరు ఉగ్రవాదుల హతం

తొయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. డేగ్వార్ సెక్టార్‌లో మల్దీవాలన్ ఏరియాలో మంగళవారం రాత్రి అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తుల కదలికలను గుర్తించినట్టు- భద్రతా బలగాలు పేర్కొన్నాయి. బుధవారం ఉదయం ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించ గానే ప్రతిఘటనగా తాము కాల్పులు చేపట్టామని భద్రతా దళాలు పేర్కొన్నాయి. బుధవారం ఆ ప్రాంతం గాలించగా ఉగ్రవాదుల మృతదేహాలు బయటపడ్డాయని చెప్పారు. మూడు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని , ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది ' అని ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్ ఎక్స్‌లో వెల్లడించింది. భారత్ లోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టు-బెట్టినట్టు- జమ్ముకశ్మీర్ డీజీపీ నళినీ ప్రభాత్ ధ్రువీకరించారు.

## ఈడీ అదుపులో తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్

మొదటిపేజీ తరువాయి..

ఇంట్లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు.. నగదు లెక్కింపు మెషిన్లు తీసుకెళ్లిన ఈడీ అధికారులు లెక్కింపు చేపడుతున్నారు.. నగదుతో పాటు- పలు డాక్యుమెంట్లు- స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. 2015లో అప్పటి ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు సుమారు రూ.4,000 కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అయితే, ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటు-చేసుకున్నట్లు- అవినీతి నిరోధక శా తన దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు- సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు- ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు- ఏసీబీ దర్యాప్తులో తేలింది.

## భారీ వర్షాలతో అమర్‌నాథ్ యాత్రకు అంతరాయం

మొదటిపేజీ తరువాయి..

నున్వాన్/???ందన్‌వారి స్థావర శిబిరాల నుంచి యాత్రను రద్దు చేయడమైందని , అలాగే భగవత్‌నగర్ నుంచి బల్తాల్, నున్వాన్ శిబిరాల నుంచి గురువారం కూడా యాత్రను రద్దు చేస్తున్నట్టు- డిపిఆర్ డివిజనల్ కమిషనర్ రమేశ్ కుమార్ వెల్లడించారు.

## ముందే సవాల్ చేయాల్సింది కదా?

మొదటిపేజీ తరువాయి..

హాజరయ్యారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ముందే సవాల్ చేయాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు చర్య తీసుకునే హక్కు చీఫ్ జస్టిస్‌కు ఉంటుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మార్చి 14న జస్టిస్ యశ్వంత వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 11:43 గంటలకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెల్లాచెదురుగా పడి ఉన్న నగదును గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగదు వీడియోలను రికార్డ్ చేసి ఢిల్లీ పోలీసులు.. సీనియర్ అధికారులకు పంచారు. అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తికి సమాచారం అందించారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నా విచారణకు ఆదేశించారు. దాదాపు రూ.15 కోట్ల వరకు నగదు ఉంటు-ందని సమాచారం. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది.

## బెట్టింగ్ యాప్‌ల కేసు

మొదటిపేజీ తరువాయి..

గడువు కోరారు. దీంతో ఆగస్టు 11న హాజరు కావాలని ఈడీ సూచించింది. ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులో పేర్కొంది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ కొనసాగిస్తోంది. మొత్తం 29 మంది సినీనటు-లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. వీరంతా పలు బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదమైంది. ఇప్పటికే తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది. వీరి ప్రమోషన్ల ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి మోసపోవడంతోపాటు- కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు రూ.వేల కోట్ల డబ్బు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఆయా ఘటనల నేపథ్యంలో సినీప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆయా కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. ప్రమోషన్లు చేసినందుకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు హవాలా మార్గంలో పలువురికి డబ్బు పంపించారనే కోణంలో ఆరా తీస్తోంది.

Chola
Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సి54 & 55, సూపర్ బి-4, తిరు వి కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండీ, చెన్నై-600 032, టి.ఎన్.

**రుణగ్రహీతకు నోటీసు**

**అమ్మకపు నోటీసు (ప్రైవేట్ ఒప్పందం ద్వారా) [సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 యొక్క నియమం 9(1) తో చదవబడిన నియమం 8 (5) మరియు (6)] # [సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 యొక్క నియమం 6]**

ఇందుమూలముగా సాధరణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) కాలమ్ (ఎ)లో పేర్కొన్న మరియు కాలమ్(సి)లో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేయబడిన కాలమ్ (డి)లో పేర్కొన్న స్థిరాస్తులను చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటార్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. వాటిని "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితో ఉందో అది" ప్రాతిపదికన విక్రయించడం జరుగుతుంది.
రుణగ్రహీత / తనఖాదారు(లు) / చట్టపరమైన వారసుడు, చట్టపరమైన ప్రతినిధులు (తెలిసిన లేదా తెలియని), కార్యనిర్వాహకుడు(లు), నిర్వాహకుడు(లు), వారసుడు(లు) & సంబంధిత రుణగ్రహీత(లు) / తనఖాదారు(లు) (మరణించినప్పటి నుండి) యొక్క అసైన్డ్(లు) కు నోటీసు ఇవ్వబడింది. [సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) తో చదవబడిన రూల్ 8 (5) మరియు (6)]
అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు & షరతుల కోసం, దయచేసి చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో అందించిన లింక్‌ను చూడండి.

| | (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ & ఎఫ్) |
|---|---|---|---|---|---|
| క్ర. సం. | లోన్ అకౌంట్ నం./ రుణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / గ్యారెంటర్(లు) పేర్లు | వసూలు చేయవలసిన O/S బకాయిలు (సెక్యూర్డ్ అప్పులు) | స్థిరాస్తి/సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరణ | స్వాధీనతా రకం | రిజర్వ్ ధర (రూ.లో) / వేలం తేదీ |
| 1. | లోన్ అకౌంట్ నం.(లు). : HL21VJI000077199 1. శ్రీ/శ్రీమతి మణికంఠ పొత్తు 2. శ్రీ/శ్రీమతి. దండు భవాని క్ర.సం. 1 & 2 చిరునామా:- కాలమ్5-72, తాడంకి, పమిడిముక్కల, వాటర్ ట్యాంక్ దగ్గర కృష్ణా-521256. ఇక్కడ కూడా: యాకమూరు తొట్లవల్లూరు మెయిన్ రోడ్ కృష్ణా 521163 | రూ. 27,37,203/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల ముప్పై ఏడు వేల రెండు వందల మూడు మాత్రమే) 29-07-2025 నాటికి బకాయి | యాకమూరు గ్రామం, యాకమూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, తోట్లవల్లూరు మండలం, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆర్.ఎస్. నంబర్ 8/3, 11/1, 11/2, 11/3, ప్లాట్ నంబర్ 1 లో డోర్ నంబర్ 1-282/2A లోని "శ్రీనివాస గృహకల్ప" ఫ్లాట్ నంబర్ 2ఎ, రెండవ అంతస్తు "శ్రీ లహరి" అపార్ట్‌మెంట్ 900 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, 180 చదరపు అడుగుల కామన్ ఏరియా, 112.0 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ఏరియా, మొత్తం 628.56 చదరపు గజాల విస్తీర్ణంలో 53.50 చదరపు గజాల విభజన లేని ఉమ్మడి విస్తీర్ణంతో, ఈ స్థలం సరిహద్దులుగా ఉంది: **తూర్పు:** ఆర్ & బి రోడ్ 56.2 అడుగులు. **దక్షిణం:** ఇతరుల ఆస్తి 94.9 అడుగులు **పశ్చిమం:** ప్లాట్ నెం. 2 56.10 అడుగులు **ఉత్తరం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు 105.6 అడుగుల ఫ్లాట్ 2A, "శ్రీ లహరి" అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తులో డబుల్ బెడ్ రూమ్. **తూర్పు:** ఓపెన్ టు స్కై **దక్షిణం:** ఓపెన్ టు స్కై **పశ్చిమం:** కామన్ కారిడార్, స్టెయిర్ కేసు మరియు లిఫ్ట్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. | స్వాధీనం | రూ. 15,90,000/- (రూపాయిలు పదిహేను లక్షల తొంభై వేలు మాత్రమే) 19.08.2025 |
| 2. | లోన్ అకౌంట్ నం.(లు). : HL03GUT000011797 1. శ్రీ/శ్రీమతి రాంబాబు విశ్వనాథుని 2. శ్రీ/శ్రీమతి. విశ్వనాథుని వెంకటేశ్వరమ్మ 3. శ్రీ/శ్రీమతి. జగదీష్ కన్నన్ క్ర.సం. 1 & 2 చిరునామా:- డోర్ నం.: 1-255 సంపత్‌బాబు కాలనీ ఆర్‌కె రెసిడెన్సీ చెరుకుపల్లె ఆంధ్రప్రదేశ్ 522309 ఇక్కడ కూడా: అభయ సాయి అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు, ఫ్లాట్ నం: 203, ఆర్‌సి కాలేజీ దగ్గర, బేతపూడి గ్రామపంచాయతీ రేపల్లె మండలం, గుంటూరు శ్యామలనగర్ 2వ లేన్ రేపల్లె 522265. | రూ. 40,87,667/- (రూపాయలు నలభై లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల అరవై ఏడు మాత్రమే) 29-07-2025 నాటికి బకాయి | ఆస్తి షెడ్యూల్ గుంటూరు జిల్లా, రేపల్లె ఉప జిల్లా, రేపల్లె మండలం, బేతపూడి గ్రామ పంచాయతీ ప్రాంతం, ఐటమ్ నం.1:- బేతపూడి గ్రామం, D.No. 338/9, 11 నుండి 16 వరకు, దగ్గరలో ఉన్న డోర్ నెం. 7-173, దీని విస్తీర్ణం 798.6 చదరపు గజాలు, దానిలో అభయ సాయి అపార్ట్‌మెంట్ ఖాళీగా ఉన్న స్థలం సరిహద్దులు: **తూర్పు:** విచారపు నాగమై వదిలిపెట్టిన 12 అడుగుల వెడల్పు గల రోడ్డు 160', 7" **దక్షిణం:** J.L.B. రోడ్డు. 45'.0" **పడమర:** మునగాల పాపయ్య మరియు ఇతరులకు చెందిన స్థలం, 161'.0" **ఉత్తరం:** గోగినేని సుధాకర్ రావుకు చెందిన స్థలం 42'.6" పైన పేర్కొన్న సరిహద్దులలో విభజించబడని మరియు పేర్కొనబడని 1/16వ వాటా అంటే, 49.91 చదరపు గజాలు, మొత్తం 798-6 చదరపు గజాలు లేదా 670.82 చదరపు మీటర్లు సైట్, ఐటెమ్ నెం. 2: పేర్కొన్న ఐటెమ్ నెం.1 అభయ సాయి అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తులో, ఫ్లాట్ నం. 203 **సరిహద్దులు: తూర్పు:** 4 అడుగుల వెడల్పు గల కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పశ్చిమం:** ఓపెన్ టు స్కై **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, అభయ సాయి అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తులో ఉన్న ఫ్లాట్ నం. 203 వెంట అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో బాల్కనీ మరియు కార్ పార్కింగ్ మొదలైన వాటితో పాటు 1130 చదరపు అడుగుల ప్లింత్ | స్వాధీనం | రూ. 10,50,000/- (రూపాయిలు పది లక్షల యాభై వేలు మాత్రమే) 19.08.2025 |

* రుణ ఒప్పందం పరంగా వర్తించే అదనపు వడ్డీతో కలిపి, యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి. చెల్లింపు తేదీ మరియు / లేదా దాని అమలు తేదీ వరకు .

తేది: 30.07.2025
ప్రదేశం: కృష్ణా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి,
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ కొరకు

**Unity Small Finance Bank Limited** UNITY Small Finance Bank

నమోదిత కార్యాలయం: బసంత్ లాక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057.
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌజ్, విద్యానగరి మార్గ్, కలీనా, సంతాక్రూజ్(ఈ), ముంబాయి 400 098

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క U/s 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు చట్టం కింద మరియు చట్టంలోని సెక్షన్ 13 (12) కింద రూల్ 3 తో చదవబడిన అధికారాలను వినియోగించి, చట్టంలోని సెక్షన్ 13 (2) కింద ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు(ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీత(లు)ను డిమాండ్ నోటీసు (లు) చేయడం జరిగింది. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్క్‌ల ప్రకారం అందజేయబడనందున, ఆ నోటీసు(లు) రుణగ్రహీత(ల)కు ప్రత్యామ్నాయ సేవా విధానం ద్వారా అంటే వార్తాపత్రికలలో ప్రచురించడం ద్వారా అందజేయబడుతున్నాయి.

| | రుణగ్రహీత(లు) పేరు & లోన్ అకౌంట్ వివరాలు | |
|---|---|---|
| 1 | 1. శ్రీ మాతాజీ నిర్మలాదేవి సారీ సెంటర్ (రుణగ్రహీత) 2. బొమ్మిడి నాగజ్యోతి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3.బొమ్మిడి మీరా సాహెద్ (సహ-రుణగ్రహీత). NPA తేదీ: 03/07/2025 మంజూరు తేదీ: 29/03/2023 లోన్ అకౌంట్ నం.: -USFBVJWLOAN000005008971 లోన్ అమౌంట్: రూ. 25,40,212.00/- | డిమాండ్ నోటీసు తేదీ: 14-07-2025 పంపిన తేదీ: 18-07-2025 అమౌంట్: రూ. 24,63,726.94/- 08/07/2025 నాటికి మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: బాపట్ల జిల్లా, మంతెనవారిపాలెం సబ్ డిస్ట్రిక్ట్, నిజాంపట్నం మండలం, నిజాంపట్నం గ్రామపంచాయత్, నిజాంపట్నం గ్రామం డి నెం. 431/4, డోర్ నెం. 2-69/a, Asst నెం. 5324 RCC భవనం 168.8 చదరపు గజాల విస్తీర్ణంలోని యావత్తు. స్థలం సరిహద్దులుగా : సరిహద్దులు: తూర్పు: పంచాయతీ సిసి రోడ్-32', పశ్చిమం: 8 అడుగుల వెడల్పు పాసేజ్-32',, ఉత్తరం: మిగిలిన కన్నా నాగరాజు విస్తీర్ణం-47'-6" : దక్షిణం: కన్నా రాజేష్ కుమార్ ఆస్తి - 47'6". ఈ సరిహద్దుల లోపల 168.8 చదరపు గజాల విస్తీర్ణం RCCతో కూడిన బిల్డింగ్. | |
| 2 | 1.శ్రీ వెంకటేశ్వర కార్పెంటరీ వర్క్స్ (రుణగ్రహీత) 2. శరత్ బాబు దాసరి (సహ-రుణగ్రహీత) 3. దాసరి దుర్గ (సహ-రుణగ్రహీత & తనఖాదారు). NPA తేదీ: 03/07/2025 మంజూరు తేదీ: 15/02/2023. లోన్ అకౌంట్ నం.: USFBVJWLOAN000005007785 & మంజూరు తేదీ: 02/01/2024 LAN: USFBVJWLOAN000005014707 లోన్ అమౌంట్: రూ.12,16,446.00/- & రూ. 5,07,190.00/- | డిమాండ్ నోటీసు తేదీ: 14-07-2025 పంపిన తేదీ: 18-07-2025 అమౌంట్: రూ. 17,39,827.40/- 08/07/2025 నాటికి మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: కృష్ణ జిల్లా, విస్సన్నపేట సబ్-రిజిస్ట్రీలోని బురుగ గూడెం మండలం, రంగాపురం గ్రామం వద్ద Rs.no: 278/5a డోర్ నెం: 2-78 అసెస్‌మెంట్ నెం: 986 (ఆస్తి పన్ను రసీదు ప్రకారం) 290.4 చదరపు గజాలు లేదా 242.81 చదరపు మీటర్ల ఆస్తి యావత్తు. ఆస్తి సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:- సరిహద్దులు (తనఖా/అమ్మకం ప్రకారం, డాక్యుమెంట్): తూర్పు: దాసరి రామకృష్ణ ఆస్తి, పశ్చిమం: సొంత రోడ్ ఉత్తరం: దాసరి జయ రాజు ఆస్తి, దక్షిణం: దాసరి జయ రాజు ఆస్తి. కొలతలు: 290.4 చదరపు గజాలు లేదా 242.81 చదరపు మీటర్ల ఆస్తి. | |
| 3 | 1. అల్ జామి ఎగ్జిమ్స్ (రుణగ్రహీత) 2. మహబూబ్ ఖాన్ పటాన్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. పట్టన్ మస్తానీ (సహ-రుణగ్రహీత). NPA తేదీ: 03/07/2025 మంజూరు తేదీ: 29/10/2022. లోన్ అకౌంట్ నం.:- USFBVJWLOAN000005005467. లోన్ అమౌంట్: రూ. 40,94,806/- | డిమాండ్ నోటీసు తేదీ: 09-07-2025 పంపిన తేదీ: 12-07-2025 అమౌంట్: రూ. 37,60,475.92/- 08/07/2025 నాటికి మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల మునిసిపాలిటీ, బాపట్ల (పశ్చిమ), గ్రామం, డి. నెం. 649/3, అసిస్ట్ నెం. 1019000326, 387.2 చదరపు గజాల స్థలం బేరింగ్ డోర్ నంబర్ 4-8-32 RCC భవనంతో కూడిన యావత్తు. సరిహద్దుగా ఉంది: తూర్పు: - పటాన్ సిరాజ్ ఖాన్‌కు చెందిన స్థలం, దక్షిణం: - మున్సిపల్ రోడ్డు, పశ్చిమం: - మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: - పల్లప్రోలు మురళీ కృష్ణకు చెందిన స్థలం. పైన పేర్కొన్న బౌండరీలలో 387.2 చదరపు గజాలు లేదా RCC భవనంతో కూడిన 323.74 చదరపు మీటర్ల స్థలం. | |
| 4 | 1. భార్గవ్ డైరీ ఫామ్ (రుణగ్రహీత) 2. మల్నీది భార్గవ్ కుమార్ (సహ-రుణగ్రహీత) 3. మల్నీది ఆశా లత (సహ-రుణగ్రహీత & తనఖాదారు). NPA తేదీ: 03/07/2025 మంజూరు తేదీ: 28/01/2023. లోన్ అకౌంట్ నం.:- USFBVJWLOAN000005007323. లోన్ మొత్తం: రూ. 25,35,955/- | డిమాండ్ నోటీసు తేదీ: 09-07-2025 పంపిన తేదీ: 12-07-2025 అమౌంట్: రూ. 24,99,174.64/- 08/07/2025 నాటికి మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నం మండలం, కోటికలపూడి గ్రామంలోని Rs.no: 39/2లో, డోర్ నం.: 1-48, అసెస్‌మెంట్ నం.: 62 (డాక్యుమెంట్ ప్రకారం) డోర్ నం.: 1-82, అసెస్‌మెంట్ నం: 82 (ఆస్తి పన్ను రసీదు ప్రకారం) 145.2 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థిరాస్తి, గ్రౌండ్, మొదటి అంతస్తు భవనం యావత్తు ఆస్తి సరిహద్దులు కింద ఉన్నాయి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: మాల్నీడి శ్రీనివాసరావు ఆస్తి, పశ్చిమం: పంచాయతీ రోడ్డు. ఉత్తరం: మాల్నీడి అంకా రావు ఆస్తి, దక్షిణం: మాల్నీడి సాంబశివరావు ఆస్తి. | |
| 5 | 1. జయంతి కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ (రుణగ్రహీత) 2. మద్ది జయంతి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. వెంకట హనుమ రమేష్‌బాబు పెరుమల్ల (సహ-రుణగ్రహీత). NPA తేదీ: 03/07/2025. మంజూరు తేదీ: 02/05/2023. లోన్ అకౌంట్ నం.:-USFBVJWLOAN000005010024. లోన్ మొత్తం: రూ. 15,29,649/- | డిమాండ్ నోటీసు తేదీ: 15-07-2025 పంపిన తేదీ: 18-07-2025 అమౌంట్: రూ. 15,17,692.72/- 08/07/2025 నాటికి మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: గుంటూరు జిల్లా నరసరావు పేట్ రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు ఉప జిల్లా, పీసపాడు గ్రామ పంచాయతీ, పీసపాడు డి.నెం.34, ఆర్‌సిసి హౌస్ డోర్ 2-120, 84 చ.గజాలు లేదా 70.56 చ.మీటర్లు సైట్ 400 చ.అడుగులు (గ్రామకంతం - Lpm No. 177) యావత్తు. సరిహద్దులుగా : సరిహద్దులు (తనఖా/విక్రయ పత్రం ప్రకారం): తూర్పు: - శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, పశ్చిమం : అల్లు వెంకటప్ప రెడ్డి ఆస్తి, ఉత్తరం: - అల్లు వెంకాయమ్మ ఆస్తి, దక్షిణం: -పంచాయత్ రోడ్ | |
| 6 | 1. ప్రసాద్ మటన్ షాప్ (రుణగ్రహీత) 2. వీరబోయిన హర్షిత (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. వీరబోయిన భిక్షం (సహ రుణగ్రహీత) 4. వీరబోయిన శివ ప్రసాద్ (సహ-రుణగ్రహీత) 5. వీరబోయిన మల్లీశ్వరి (సహ-రుణగ్రహీత). NPA తేదీ: 03/07/2025. మంజూరు తేదీ: 27/07/2022 & 28/06/2023. లోన్ అకౌంట్ నం.: USFBVJWLOAN000005004498 & USFBVJWLOAN000005010870 లోన్ మొత్తం: రూ. 30,49,596/- & రూ. 20,26,920/- | డిమాండ్ నోటీసు తేదీ: 09-07-2025 పంపిన తేదీ: 16-07-2025 అమౌంట్: రూ. 47,78,266.80/- 08/07/2025 నాటికి మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్-రిజిస్ట్రార్, పమిడిముక్కల మండలం, మంటాడ గ్రామం & గ్రామ పంచాయతీ, Rs.నెం: 123/2లోని డోర్ నెం: 4-132 దగ్గర ఉన్న ఆస్తి (పత్రం ప్రకారం) డోర్ నెం: 4-34, అసెస్‌మెంట్ నెం: 614 (పన్ను చెల్లించిన రసీదు ప్రకారం) 125.00 చదరపు గజాలు లేదా 104.5 చదరపు మీటర్లు యావత్తు సరిహద్దులుగా :- సరిహద్దులు (తనఖా/అమ్మకపు పత్రం ప్రకారం): తూర్పు: గుర్రాల ఆంజనేయ ప్రసాద్ ఆస్తి, పశ్చిమం: శ్రీ కృష్ణానంద్ కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ సొసైటీ లిమిటెడ్ ఆస్తి, ఉత్తరం: విజయవాడ - మచిలీపట్నం రోడ్ దక్షిణం: పాలచర్ల వీర కుమార్ ఆస్తి | |
| 7 | 1. మహాలక్ష్మి డైరీ ఫామ్ (రుణగ్రహీత) 2. యెరువ గోవర్ధన రెడ్డి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. అక్కల మాధవై లత (సహ-రుణగ్రహీత). NPA తేదీ: 03/07/2025. మంజూరు తేదీ: 27/07/2023 లోన్ అకౌంట్ నం.: USFBVJWLOAN000005011039 లోన్ మొత్తం: రూ. 10,11,711/- | డిమాండ్ నోటీసు తేదీ: 09-07-2025 పంపిన తేదీ: 16-07-2025 అమౌంట్: రూ. 10,29,111.26/- 08/07/2025 నాటికి మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, ఫిరంగిపురం సబ్ డిస్ట్రిక్ట్, వేమవరం పంచాయతీ, వేమవరం గ్రామం డి. నెం. 121 వద్ద ఉన్న డోర్ నం.1-64 A అసెట్ నెం. 64 A 96.93 చదరపు గజాల విస్తీర్ణం లేదా 81.13 చదరపు మీటర్ల RCC భవనం యావత్తు , దీని సరిహద్దులు (తనఖా/అమ్మకపు పత్రం ప్రకారం): తూర్పు: పంచాయతీ బజార్. పశ్చిమం: మండల వెంకటేశ్వర రెడ్డికి చెందిన ఆస్తి ఉత్తరం: పులగం శంకర్ రెడ్డికి చెందిన ఆస్తి దక్షిణం: యెరువ శ్రీనివాసరావు రెడ్డికి చెందిన ఆస్తి, ఈ సరిహద్దులలో 96.93 చదరపు గజాల విస్తీర్ణం లేదా RCC భవనంతో కూడిన 81.13 చదరపు మీటర్ల స్థలం. | |
| 8 | 1. గుమ్మడి శాంతి రాజు (రుణగ్రహీత) 2. బోనిగల దివ్య (సహ-రుణగ్రహీత & తనఖాదారు). NPA తేదీ: 03/07/2025. మంజూరు తేదీ: 16/08/2023 లోన్ అకౌంట్ నం.: USFBVJWLOAN000005011664 లోన్ మొత్తం: రూ. 11,13,672/- | డిమాండ్ నోటీసు తేదీ: 09-07-2025 పంపిన తేదీ: 12-07-2025 అమౌంట్: రూ. 11,29,203.04/- 08/07/2025 నాటికి మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, గుడిపూడి గ్రామ పంచాయతీ, గుడిపూడి గ్రామం,డి నెం. 253/5 లో, డోర్ నెం. 5-116 అసెస్‌మెంట్ నెం. 220, 145.2 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం, సరిహద్దుల ద్వారా సరిహద్దులుగా ఉంది (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: పంచాయతీ రోడ్డు. పశ్చిమం: బోయిన శ్రీనివాసరావు ఆస్తి, ఉత్తరం: గుమ్మడి రవి ఆస్తిదక్షిణం: కొచ్చెర్ల దావీదు ఆస్తి, పై సరిహద్దుల లోపల Ac. 0.03 సెంట్లు లేదా 145.2 చదరపు గజాల లేదా 121.4 చదరపు మీటర్లు RCC భవనం | |
| 9 | **Name of the Borrower(s) & Loan Account Details** 1. లష్ కేఫ్ (రుణగ్రహీత) 2. దోగిపర్తి అన్విత (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. చౌతా శ్రీనివాసరావు (సహ-రుణగ్రహీత). NPA తేదీ: 03/07/2025. మంజూరు తేదీ: 29/01/2024 లోన్ అకౌంట్ నం.: USFBVJWLOAN000005015302 లోన్ మొత్తం: రూ. 25,37,926/- | డిమాండ్ నోటీసు తేదీ: 09-07-2025 పంపిన తేదీ: 16-07-2025 అమౌంట్: రూ. 25,93,205.80/- 08/07/2025 నాటికి మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రార్ జిల్లా, స్టువర్టుపురం గ్రామ పంచాయతీ ప్రాంతం, మురుకొండపాడు గ్రామంలో ఉన్న D.no.862/1b, ఆస్తి నెం. 251, బేరింగ్ డోర్ నెం.9-92, విస్తీర్ణం Ac.0.04 1/2 సెంట్లు లేదా 217.8 చదరపు గజాల స్థలం గడ్డితో కప్పబడిన ఇంటి యొక్క యావత్తు సరిహద్దులుగా:- సరిహద్దులు (తనఖా/అమ్మకపు పత్రం ప్రకారం): తూర్పు: పంచాయతీ రోడ్డు.పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: కంచర్ల జోసెఫ్ ఆస్తి, దక్షిణం: షేక్ మేరీ ఆస్తి, పై సరిహద్దుల లోపల 217.8 చదరపు గజాల స్థలం లేదా గడ్డితో కప్పబడిన ఇంటి 182.95 చదరపు మీటర్ల స్థలం. | |

పైన పేర్కొన్న బకాయిలను 60 (అరవై) రోజులలోపు తిరిగి చెల్లించకపోతే, దిగువ సంతకందారు చట్టంలోని నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను అమలు చేయవలసి ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, మీరు అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా ఇక్కడ సూచించబడిన ఏవైనా సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించడం లేదా బదిలీ చేయడం నుండి నిరోధించబడ్డారని దయచేసి గమనించండి. ఈ నిబంధన యొక్క ఏదైనా ఉల్లంఘన నేరం మరియు చట్టం ప్రకారం శిక్షార్హమైనది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీతలు కోరుకుంటే, సాధారణ కార్యాలయ సమయాల్లో ఏదైనా పని దినంలో దిగువ సంతకందారు నుండి దానిని తీసుకోవచ్చు.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి
తేదీ: 31.07.2025 — యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# తమిళనాడు బిజెపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ

చెన్నై,జూలై30(సాక్ష్యం): ప్రముఖ సినీ నటి, భాజపా నాయకురాలు ఖుష్బూ సుందర్‌కు భాజపాలో ముఖ్యమైన పదవి దక్కింది. త్వరలో తమిళనాడు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పార్టీపరంగా ఆమెకు కీలక పదవిని కట్టబెట్టారు. తమిళనాడు భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఆమె నియమితులయ్యారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదంతో కొత్త రాష్ట్ర వర్గాన్ని నియమించినట్లు– ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్ ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 14మంది నియమితులు కాగా.. ఈ జాబితాలో ఖుష్బూ సుందర్‌కు చోటు దక్కింది. అలాగే, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా ఐదుగురు, రాష్ట్ర కార్యదర్శులుగా 14 మందితో కూడిన జాబితాను నయనార్ నాగేంద్రన్ తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసుకున్నారు. ఖుష్బూ ప్రస్తుతం జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా, భాజపా జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ– సభ్యురాలిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. వీటికి తోడు ఈ పదవి అదనంగా నిర్వహించనున్నారు.

# గ్యాస్ గోదాంను తరలించండి

హైదరాబాద్(సాక్ష్యం), జూలై 14: భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల మరియు నివాస ప్రాంతానికి అత్యంత సమీపంలో ఉన్న HP గ్యాస్ గోదాం వల్ల ముప్పును గురించి ఫిర్యాదు (HRC.No.1224/2022) పై స్పందించిన తెలంగాణ మానవ హక్కుల కమిషన్. జిల్లా కలెక్టర్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. గౌరవ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని కమిషన్, ఈ విషయమై 14.07.2025న ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలలూ, నివాస ప్రాంతాల మధ్య ఇటువంటి ప్రమాదకర గోడౌన్ల నిర్వహణ ప్రజల జీవించే హక్కును (ఆర్టికల్ 21) ఉల్లంఘించడమేనని కమిషన్ పేర్కొంది. ఇలాంటి ప్రాంతాల్లో ప్రమాదకర పదార్థాల నిల్వ ప్రజల ప్రాణభద్రతకు ముప్పుగా నిలుస్తుందని స్పష్టం చేసింది. రెండు నెలల లోపు సంబంధిత అధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌ను గౌరవ కమిషన్ ఆదేశిస్తూ కేసును ముగించింది.

# నిస్సార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

మొదటిపేజీ తరువాయి..

నాసా సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, నాసా కలిసి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వీ–ఎఫ్16 వాహక నౌక నింగిలోకి మోసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రపంచ దేశాలు ప్రయోగించిన వాటిలో ఇదే అత్యంత ఖరీదైన ఉపగ్రహంగా నిలవనుంది. ఈ వాహక నౌకను తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి విజయవంతంగా ప్రయోగించారు. నాసా, ఇస్రో కలిసి రూపొందించిన సింథటిక్ ఎపెర్చర్ రాడార్ ఉపగ్రహం కోసం నాసా 1.16 బిలియన్ డాలర్లు సమకూర్చింది. అలాగే భారత్ 90 మిలియన్ డాలర్లు కేటాయించింది. ఈ నైసార్ ఉపగ్రహం అత్యంత శక్తివంతమైన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్లలో ఒకటిగా నిలిచింది. దాదాపు 2392 కిలోల బరువు గల ఈ ఉపగ్రహం.. జీఎస్ఎల్‌వీ బయలుదేరిన 18:59 నిమిషాలకు భూమి నుంచి 747 కిలోమీటర్ల ఎత్తులో విడిపోనుంది.

# సీఎం రేవంత్‌తో మీనాక్షి భేటీ

మొదటిపేజీ తరువాయి..



ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు– ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టు–బట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

# మరో కొత్త డిస్కమ్

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు– ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷–లాంట్స్ ఏర్పాటు– చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు



అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# చైనా కొత్త గురు రాహుల్

మొదటిపేజీ తరువాయి..

వివరణ గురించి చైనా రాయబారి నుండి ప్రైవేట్ ట్యూషన్ తీసుకోవడానికి కాంగ్రెస్ నాయకుడు ఇష్టపడతారని జైశంకర్ అన్నారు. 2017 డోక్లాం ప్రతిష్టంభన సమయంలో, భారత వైఖరిని సపోర్ట్



చేయకుండా.. చైనా రాయబారిని కలిశారని జైశంకర్ గుర్తు చేశారు. 'డోక్లాం సంక్షోభం కొనసాగుతోంది. మన సైన్యం చైనా సైన్యాన్ని ఎదుర్కొంటు–ండగా, ప్రతిపక్ష నాయకుడు.. మన ప్రభుత్వం లేదా విదేశాంగ మంత్రిత్వ నుండి కాకుండా, చైనా రాయబారి నుండి వివరణ తీసుకునేందుకు ఎంచుకున్నారని జైశంకర్ విమర్శించారు.కాగా, చైనాతో కాంగ్రెస్ అనుమానాస్పద సంబంధాలను కలిగి ఉందని జైశంకర్ ఆరోపించడం ఇదే మొదటిసారి కాదు. జూలై 25న, కాంగ్రెస్ కు చైనాతో 'రహస్య ఒప్పందాల' దీర్ఘకాల చరిత్ర ఉందని ఆయన ఆరోపించారు. వారి ఒప్పందాలు దేశ సార్వభౌమత్వాన్ని, వ్యూహాత్మక స్థితిని నిరంతరం రాజీ పడేలా చేశాయని అన్నారు. 1962 ఇండో–చైనా యుద్ధాన్ని ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ విధానాలే బలహీనమైన భౌగోళిక రాజకీయ స్థానానికి కారణమని ఆరోపించారు. దౌత్యపరంగా, వ్యూహాత్మకంగా.. పెరుగుతున్న చైనా ప్రభావాన్ని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ పదేపదే విఫలమైందని జైశంకర్ ఆరోపించారు. పాకిస్తాన్‌కు సింధూజలాల నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి వెనకడుగు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ విధించిన ఆంక్షల్లో భాగంగా నిలిపివేసిన సింధూ నదీ జలాల ఒప్పందంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో బుధవారంనాడు స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ నదీ జాలల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టు–గా నీరు, రక్తం కలిసి ప్రవహించవని ఆయన పునరుద్ఘాటించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు. నెహ్రూ నేతృత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దలేమని ఆరు దశాబ్దాలుగా చెబుతూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చేసి చూపించింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం అని జైశంకర్ చెప్పారు. అప్పటి నెహ్రూ ప్రపంచం శాంతి కోసం కాకుండా బుజ్జగింపు విధానాలతో సింధూ జలాల ఒప్పందంపై సంతకాలు చేశారని తప్పుపట్టారు. మోదీ ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఉగ్రవాదం అనేది ఇవాళ్ల గ్లోబల్ ఎజెండా అయిందని జైశంకర్ చెప్పారు. ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్క్ ద్వారా పాకిస్థాన్‌పై భారత్ ఒత్తిడి తీసుకురాగలిగిందని, అంతర్జాతీ భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం లేకున్నా లష్కరే తొయిబా ప్రాక్సీ ది రిసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)పై ఆంక్షలు విధించేందుకు యూఎన్‌ను ఒప్పించగలిగిందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తనపనేనంటూ టీఆర్ఎఫ్ ప్రకటించుకోవడాన్ని మంత్రి గుర్తు చేశారు.


**Canara Bank** A Government of India Undertaking | सिंडिकेट Syndicate

**స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్**
స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్, టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్-500003
E-MAIL:cb7619@canarabank.com

**Ref: 7619/LITL/SALE NOTICE/02/2025-26**
**Date: 28.07.2025**

**అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002, రూల్ 8(6) & 6(2)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా మెస్సర్స్ ల్యాంకో ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న దాని డైరెక్టర్లు మరియు హామీదారులు (ఎ) శ్రీ ఎల్ మధుసూదన్ రావు తండ్రి ఎల్.వి. రామా నాయుడు (బి) శ్రీమతి రామలక్ష్మమ్మ తండ్రి మాల్కొండయ్య వేమన వారి నుండి సికింద్రాబాద్‌లోని కెనరా బ్యాంక్, స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజర్‌మెంట్ బ్రాంచ్‌కు బకాయి ఉన్న రూ. 12,48,55,25,964.11 (రూపాయలు ఒక వెయ్యి రెండు వందల నలభై ఎనిమిది కోట్ల యాభై ఐదు లక్షల ఇరవై ఐదు వేల తొమ్మిది వందల అరవై నాలుగు మరియు పదకొండు పైసలు మాత్రమే) (30/04/2025 నాటికి ఒప్పంద బకాయిలు మరియు 01/05/2025 నుండి విధించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు) రాబట్టుకొనేందుకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్, సికింద్రాబాద్, హైదరాబాద్ అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోవడం జరిగింది. తరువాత ఫాలో అప్ కోసం కెనరా బ్యాంక్ యొక్క SAM బ్రాంచ్, సికింద్రాబాద్‌కు బదిలీ చేయబడిన స్థిరాస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" "ఉన్నది ఉన్నట్లుగా" "ఏదయితో ఉందో అది" ప్రాతిపదికన 20.08.2025న విక్రయించడం జరుగుతుంది.

**స్థిరాస్తి యొక్క పూర్తి వివరణ మరియు వివరాలు**

లాట్ నం.1 ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, కాన్పూర్ దేహత్ జిల్లా, భోగింగ్‌పూర్ తహసీల్, చాపర్‌ఘాటా గ్రామంలోని "థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రత్యేకంగా సేకరించిన" క్రింద వివరించిన సర్వే నం./గట నం.లోని 126.9694 హెక్టార్లు/313.6144 ఎకరాలు ఖాళీగా ఉన్న వ్యవసాయేతర భూమి అంతా

జిలా 1 రామబాయి నగర్ తెహసీల్ 2 భోగ్నిపూర్ పర్గణ 3 భోగ్నిపూర్ గ్రామం 4 చాపర్‌ఘట

| గట నం. | అనుమతించిన ఏరియా హెక్టార్లలో | గట నం. | అనుమతించిన ఏరియా హెక్టార్లలో | గట నం. | అనుమతించిన ఏరియా హెక్టార్లలో |
|---|---|---|---|---|---|
| 637 | 1.239 | 674 min | 0.819 | 756min. | 0.666 |
| 638 | 0.184 | 674 min | 0.461 | 757min. | 0.307 |
| 639 | 0.102 | 674 min | 0.676 | 757min. | 0.410 |
| 640 | 0.082 | 674 min | 0.410 | 757min. | 0.2689 |
| 658/1 | 0.307 | 676 min. | 0.410 | 757min. | 0.102 |
| 658/2 | 0.410 | 676 min. | 0.287 | 759 min. | 0.2050 |
| 658 min. | 0.512 | 676 min. | 0.563 | 759 min. | 0.3075 |
| 659 | 0.522 | 676 min. | 0.205 | 759 min. | 0.225 |
| 659 | 0.522 | 676 min. | 0.205 | 759 min. | 0.225 |
| 662 min. | 0.3263 | 677 min. | 0.512 | 759 min. | 0.410 |
| 662 min. | 0.154 | 677 min. | 0.717 | 759 min. | 0.2870 |
| 662 min. | 0.0510 | 677 min. | 0.410 | 759 min. | 0.410 |
| 663/1 | 0.116 | 677 min. | 0.410 | 764 min. | 1.229 |
| 663/2 | 0.116 | 677 min. | 0.205 | 765 min. | 0.819 |
| 663/3 | 0.116 | 748 min. | 2.049 | 765 min. | 0.164 |
| 663/4 | 0.116 | 748 min. | 0.082 | 765 min. | 0.819 |
| 665 | 1.454 | 749 | 0.799 | 766 min. | 1.434 |
| 666 min. | 0.410 | 750 min. | 0.164 | 766 min. | 0.922 |
| 667 | 0.369 | 750 min. | 0.502 | 766 min. | 0.410 |
| 669 | 0.051 | 751 | 0.051 | 766 min. | 0.297 |
| 670 | 0.051 | 752 min. | 0.256 | 767 min. | 1.536 |
| 671 min. | 0.410 | 752 min. | 0.328 | 767 min. | 0.615 |
| 671 min. | 0.819 | 752 min. | 0.307 | 768 min. | 1.526 |
| 672 | 1.024 | 753 | 0.738 | 769 | 1.536 |
| 672 min. | 1.454 | 754 | 0.400 | 770 min. | 1.536 |
| 673 min. | 0.205 | 755 min. | 0.461 | 770 min. | 0.297 |
| 673 min. | 1.413 | 755 min. | 0.133 | 770 min. | 0.205 |
| 673 min. | 0.256 | 756 min. | 0.041 | 771 min. | 0.205 |
| 771 min. | 0.102 | 785 min. | 0.819 | 808 min. | 0.215 |
| 771 min. | 0.451 | 786/2 | 1.126 | 808 min. | 0.328 |
| 771 min. | 0.410 | 786/1 | 0.727 | 808 min. | 0.307 |
| 771 min. | 0.717 | 791 | 1.424 | 808 min. | 0.410 |
| 772 min. | 0.594 | 792 min. | 0.2050 | 809 min. | 0.615 |
| 772 min. | 0.7680 | 792 min. | 0.5630 | 809 min. | 0.758 |
| 773 min. | 1.536 | 797 min. | 0.051 | 810 min. | 0.717 |
| 773 min. | 0.481 | 797 min. | 1.536 | 810 min. | 0.205 |
| 774 min. | 0.307 | 797 min. | 0.348 | 810 min. | 0.205 |
| 774 min. | 0.758 | 798 min. | 0.164 | 811 min. | 0.502 |
| 774 min. | 0.205 | 798 min. | 1.536 | 811 min. | 1.331 |
| 775 min. | 0.615 | 799 min. | 0.717 | 811 min. | 0.205 |
| 775 min. | 0.615 | 799 min. | 1.024 | 812 min. | 0.102 |
| 776 min. | 0.922 | 800 min. | 1.536 | 812 min. | 0.819 |
| 776 min. | 0.645 | 800 min. | 0.348 | 812 min. | 0.082 |
| 777 min. | 0.686 | 801 min. | 0.615 | 813 min. | 0.184 |
| 777 min. | 1.536 | 801 min. | 0.819 | 813 min. | 1.434 |
| 778 min. | 0.512 | 801 min. | 0.717 | 813 min. | 0.819 |
| 778 min. | 0.307 | 802 min. | 0.307 | 814 min. | 0.287 |
| 778 min. | 0.451 | 802 min. | 1.536 | 814 min. | 0.410 |
| 778 min. | 0.410 | 803 min. | 0.707 | 814 min. | 1.229 |
| 778 min. | 0.819 | 804 min. | 0.819 | 815 min. | 0.205 |
| 780 min. | 0.615 | 804 min. | 0.819 | 815 min. | 0.130 |
| 780 min. | 0.410 | 804 min. | 0.451 | 815 min. | 0.410 |
| 780 min. | 0.758 | 805 min. | 0.153 | 818 min. | 0.512 |
| 780 min. | 0.205 | 805 min. | 0.307 | 818 min. | 0.615 |
| 781 min. | 0.400 | 805 min. | 0.205 | 819 | 1.147 |
| 781 min. | 1.024 | 805 min. | 0.615 | 820 min. | 0.307 |
| 781 min. | 0.615 | 805 min. | 1.085 | 820 min. | 0.717 |
| 781 min. | 0.164 | 806 min. | 0.615 | 820 min. | 0.205 |
| 781 min. | 0.615 | 806 min. | 0.205 | 820 min. | 0.512 |
| 781 min. | 0.819 | 806 min. | 0.574 | 821 min. | 0.113 |
| 781 min. | 0.307 | 806 min. | 0.410 | 821 min. | 0.307 |
| 782 min. | 0.563 | 807 min. | 0.748 | 821 min. | 1.536 |
| 785 min. | 0.410 | 807 min. | 0.410 | 822 min. | 0.256 |
| 785 min. | 1.065 | 807 min. | 0.410 | 822 min. | 0.205 |
| 785 min. | 0.615 | | | 822 min. | 0.307 |

జిలా 1 కాన్పూర్ దేహత్ తెహసీల్ 2 భోగ్నిపూర్ పర్గణ 3 భోగ్నిపూర్ గ్రామం4 చాపర్‌ఘట

| గట నం. | అనుమతించిన ఏరియా హెక్టార్లలో | గట నం. | అనుమతించిన ఏరియా హెక్టార్లలో |
|---|---|---|---|
| 774 | 0.2050 | 757 min. | 0.5540 |
| 776 | 0.2050 | 660 | 0.7480 |
| 808 | 0.4100 | 748 | 0.1440 |
| 759 min. | 1.0240 | 755 | 0.5120 |
| 772 min. | 0.3840 | 767 min. | 0.5630 |
| 782/1 | 1.4340 | 810 min. | 0.4200 |
| 782/1 | 0.3590 | 662 min. | 0.0510 |
| 820 | 0.4100 | 809 min. | 1.0240 |
| 822 | 0.4100 | 782/1 min. | 0.0510 |
| 792 min. | 0.2050 | 808 min. | 0.4100 |
| 763 | 0.3790 | 788 | 0.1040 |
| 782 min. | 0.1020 | 780 | 0.2050 |
| 812 | 1.5360 | 768 | 0.9730 |
| 657 min. | 1.4340 | | |
| 658/3 | 0.4100 | | |
| 657 | 0.1020 | | |
| 661 | 0.8400 | | |
| 788 min. | 1.5360 | | |
| 662 | 0.1957 | | |
| 759 min. | 0.1025 | | |
| 757 min. | 0.3075 | | |
| 764 | 0.5630 | | |
| 759 min. | 0.0547 | | |
| 757 min. | 0.0969 | | |
| 757 min. | 0.0384 | | |

ఈ ఆస్తిని 1320 మెగావాట్ల సామర్థ్యం గల బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్‌ను నిర్మించి, నడపడానికి, నిర్దిష్ట ప్రయోజనం కోసం ఉపయోగించడానికి ప్రభుత్వం నుండి సేకరించడం జరిగింది.

**రిజర్వ్ ధర రూ. 25,39,000/- మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. 2,53,90,000/-**
**ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ 19.08.2025న సా॥ 5:00 గం॥ల లోపు డిపాజిట్ చేయాలి**

* బ్యాంకుకు తెలిసినంతవరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేవు.
అయితే, ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ సమర్పించే ముందు అప్పులు, ఆస్తుల టైటిల్, ఆస్తులను ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిల గురించి స్వతంత్ర విచారణలు చేయవలసి ఉంటుంది.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో అందించిన "ఇ-వేలం" లింక్‌ను చూడండి లేదా ఏదైనా పని దినంలో కార్యాలయ వేళల్లో అధీకృత అధికారి, SAM బ్రాంచ్, కెనరా బ్యాంక్, సికింద్రాబాద్‌ను సంప్రదించవచ్చు. ఫోన్ నంబర్ 9885660606/ 9963737045.

**ఇతర నిబంధనలు మరియు షరతులు:** ఎ) వేలం/బిడ్డింగ్ https://baanknet.com/ వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే జరుగుతుంది. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు వివరణాత్మక నిబంధనల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచిస్తున్నాము. బి) బిడ్ సమర్పించే ముందు ఆస్తి మరియు స్పెసిఫికేషన్ గురించి తనిఖీ చేసి తమను తాము సంతృప్తి పరచుకోవడం బిడ్డర్ల బాధ్యత. ఆస్తిని అధీకృత అధికారితో ముందస్తు అనుమతితో 18.08.2025న ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల మధ్య తనిఖీ చేయవచ్చు. సి) ఆస్తిని రిజర్వ్ ధర కంటే ఎక్కువ ధరకు అమ్ముతారు మరియు పాల్గొనే బిడ్డర్లు వేలం ప్రక్రియలో తమ ఆఫర్‌ను మరింత మెరుగుపరచుకోవచ్చు. డి) రిజర్వ్ ధరలో 10% ఇఎండి మొత్తాన్ని M/s PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వాలెట్‌లో నేరుగా జమ చేయాలి లేదా చలాన్‌ను జనరేట్ చేయడం ద్వారా 19.08.2025న సాయంత్రం 5:00 గంటలకు లేదా అంతకు ముందు చలాన్‌లో పేర్కొన్న విధంగా ఖాతా వివరాలలో RTGS/NEFT ద్వారా ఇఎండి ని జమ చేయాలి. మరిన్ని వివరాలు/రిజిస్ట్రేషన్ కోసం ఉద్దేశించిన బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ M/s PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) వెబ్‌సైట్‌ను సంప్రదించాలి:https://baanknet.com/ సంప్రదింపు నంబర్లు:8291220220 మరియు E-mail:support.baanknet@psballiance.com. ఇ) విజయవంతం కాని బిడ్డర్ డిపాజిట్ చేసిన ఇఎండి వారికి తిరిగి చెల్లించబడుతుంది. ఇఎండి కి ఎటువంటి వడ్డీ ఉండదు. ఎఫ్) పైన పేర్కొన్న విధంగా వేలం రిజర్వ్ ధర వద్ద ప్రారంభమవుతుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను రూ. 1,00,000/- గుణకారంతో మెరుగుపరచుకోవాలి. "ఆన్‌లైన్" వేలం ముగింపులో అత్యధిక బిడ్‌ను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ) సమర్పించిన బిడ్డర్‌ను విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటిస్తారు. సెక్యూర్డ్ క్రెడిటర్ ధృవీకరించబడితే, విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అమ్మకం నిర్ధారించబడుతుంది. జి) విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 25% (ఇప్పటికే చెల్లించిన ఇఎండితో సహా) వెంటనే డిపాజిట్ చేయాలి, అంటే అదే రోజు లేదా తదుపరి పని దినం తర్వాత కాదు. సెక్యూర్డ్ క్రెడిటర్ అమ్మకం నిర్ధారించిన తేదీ నుండి 15 రోజుల్లోపు బ్యాలెన్స్ చెల్లించాలి. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరను చెల్లించడంలో విఫలమైతే, మొత్తం అతను/ఆమె చెల్లించిన మొత్తాన్ని సెక్యూర్డ్ క్రెడిటర్‌కు జప్తు చేస్తారు మరియు ఆస్తిని తిరిగి అమ్ముతారు మరియు ఆస్తిపై లేదా దానిని తరువాత విక్రయించే మొత్తంలో ఏదైనా భాగానికి సంబంధించిన అన్ని క్లెయిమ్‌లను అతను/ఆమె కోల్పోతారు. హెచ్) రూ. 50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు మాత్రమే) మరియు అంతకంటే ఎక్కువ అమ్మకపు ఆదాయం కోసం, విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ఆదాయంపై 1% రేటుతో TDSని తగ్గించి, TDS సర్టిఫికెట్ యొక్క అసలు రసీదును బ్యాంకుకు సమర్పించాలి. i) వర్తించే విధంగా రవాణా, స్టాంప్ డ్యూటీ/GST రిజిస్ట్రేషన్ ఛార్జీలు మొదలైన అన్ని ఛార్జీలను విజయవంతమైన బిడ్డర్ మాత్రమే భరించాలి. విజయవంతమైన బిడ్డర్ చట్టబద్ధమైన/చట్టవిరుద్ధమైన బకాయిలు, పన్నులు, రేట్లు. నిర్వహణ ఛార్జీలు మొదలైనవి కూడా భరించాలి. జె) ఎటువంటి కారణం చూపకుండానే ఇ-వేలం యొక్క నిబంధనలు మరియు షరతులను వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి లేదా మార్చడానికి అధీకృత అధికారి అధికారం కలిగి ఉన్నారు.

**ప్రత్యేక సూచన/జాగ్రత్త: బిడ్డర్లు తమ సొంత ప్రయోజనాల దృష్ట్యా చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ చేయకూడదు. అటువంటి సందర్భాలలో బిడ్డర్ లేదా విక్రేత వైపు నుండి ఏవైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) కెనరా బ్యాంక్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించవు. అటువంటి అనిశ్చిత పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు బ్యాకప్, విద్యుత్ సరఫరా మరియు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ప్రత్యామ్నాయలను చేసుకోవాలి, తద్వారా వారు అటువంటి పరిస్థితిని అధిగమించగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.**

తేదీ: 28.07.2025 ప్రదేశం: సికింద్రాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

### మాజీ జడ్పిటిసి పామనగుల అచ్చాలు

చిట్యాల జూలై 30(సాక్ష్యం):
కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 2 నుండి 18వ తేదీ వరకు జరిపే మోటార్ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుళ్ళ అచ్చాలు విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో బుధవారం నాడు జరిగిన కల్లుగీత కార్మిక సంఘం చిట్యాల మండల



సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నార్కట్‌పల్లి మండలం అవురవాణి గ్రామంలోని అమరజీవి కా,బైరుమల్లయ్య విగ్రహం నుండి జిల్లాలోని వివిధ గ్రామాలలోని అమరుల సభలు జరుపుతూ సమస్యల పరిష్కారం కోసం ఈ యాత్ర కొనసాగించనున్నట్లు తెలిపారు .ఈనెల 18న సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని నల్లగొండలో ముగింపు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మామిడి హనుమంతు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు, గుణగంటి కృష్ణయ్య ,నకరెకంటి రాములు, గుణగంటి సైదులు, నాతి వెంకట్రామయ్య, ఊడుగు సత్తయ్య ,పాలకురి వెంకన్న ,వెంకటయ్య, కట్టంగూరు శ్రీనివాస్ వివిధ సొసైటీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంపై గురి పెడితే ఉన్నత స్థాయికి ఎదుగుతారు

### – ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామకృష్ణ

చౌటుప్పల్ జూలై 30 (సాక్ష్యం )
విద్యార్థులు లక్ష్యం పై గురి పెడితే ఉన్నత స్థాయిని సాధించగలరని జీనియస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామకృష్ణ తెలిపారు. బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సౌజన్యంతో చౌటుప్పల్ పురపాలిక తంగడపల్లి, మండల పరిధిలోని దేవలమ్మ నాగారం లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బుధవారం



ఇంద్రజాల ప్రదర్శనను వ్యక్తిత్వ వికాస శిక్షణ మిలితం చేసి నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. కులము, మతం, పేదరికం ప్రతిభకు అడ్డు కాదని, ఎంతోమంది క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారని వివరించారు. మనిషి మెదడు కోటి కంప్యూటర్లతో సమానమని, ఎంతో శక్తివంతమైన మెదడును సరైన విధంగా ఉపయోగించుకుంటే అద్భుతాలు సాధించవచ్చునని తెలిపారు. ఎవరికైనా రోజుకు 24 గంటల సమయమే ఉంటుందని, దాన్ని సక్రమంగా ప్రణాళిక ప్రకారం వినియోగించుకోవాలని సూచించారు. సెల్ ఫోను వినియోగం సమయాన్ని తినేస్తుందని, దానికి బానిసైతే జీవితం నరకంగా మారుతుందని హెచ్చరించారు. సిగరెట్టు, గుట్కా, మద్యం అలవాటు ఎన్నో జీవితాలను నాశనం చేస్తుందని ఉదాహరించారు. విద్యార్థి జీవితం ఎంతో విలువైందనీ చెప్పారు. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేదరికం నుంచి ప్రపంచం గౌరవించే స్థాయికి ఎదిగారని, ఆయన చెప్పినట్టుగా విద్యార్థులు పెద్ద లక్ష్యాలు పెట్టుకోవాలని వాటిని సాధించేవరకు విశ్రమించకూడదని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, ప్రధానోపాధ్యాయురాలు ధీరావత్ భార్గవి, లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చైర్మన్ తిరందాసు జగన్నాథ్, కార్యదర్శి ఎండి అతహర్ పాష, కోశాధికారి చిలువేరు మంగయ్య, కటకం ప్రశాంత్, సంపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి స్ప్రే డ్రోన్ల ఆవిష్కరణ

సాక్ష్యం న్యూస్ జులై 30, దంతాలపల్లి ప్రతినిధి:
దంతాలపల్లి మండలం ఆగపేట గ్రామంలో బుధవారం భారతీయ కిసాన్





సంఘ్ జాతీయ అధ్యక్షులు సాయిరెడ్డి ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ వ్యవసాయానికి స్ప్రే చేసే ఆధునిక పరిజ్ఞానం తో తయారుచేసిన డ్రోన్లని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ ఇన్చార్జి అధికారి అజ్మీర శ్రీనివాసరావు, కమిటీ చైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి, ఏఎంసి తొర్రూర్ వైస్ చైర్మన్ బట్టు నాయక్, వ్యవసాయ అధికారిని పి వాహిని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జయపాల్ రెడ్డి,కొమ్మినేని సతీష్, మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## యూరియా దందాపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యేచిరుమర్తి

చిట్యాల జులై 30(సాక్ష్యం):
వెలిమినేడు పిఏసిఎస్ లో బ్లాక్ మార్కెట్ యూరియా దందాపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధ్యులైన చైర్మన్ ని వెంటనే సస్పెండ్ చేయాలనీ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా చిట్యాల మండలంలోని వెలిమినేడు పిఏసిఎస్ ద్వారా రైతులకు ఇవ్వవలసిన యూరియాను అక్రమంగా ప్రైవేట్ కంపెనీకి విక్రయించిన ఘటనపై బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని బ్లాక్ మార్కెట్ యూరియా దందా వలన యావత్ తెలంగాణ రైతులు దుమ్మెత్తి పోతున్నారన్నారని మండిపడ్డారు. రైతులకు ఇవ్వవలసిన యూరియా నిల్వలను పాలకవర్గం ఆదేశాలతో డీ ఈ ఎఫ్, యాడ్ బ్లూ ప్రైవేట్ కంపెనీకి అక్రమంగా విక్రయించారని, ఇప్పటికే ఒక్క లోడ్‌కు 50 బస్తాల చొప్పున దాదాపు 1000 బస్తాలు ప్రైవేట్ సంస్థకు తరలించబడినట్టు ఆయన ఆరోపించారు. ఈ తతంగానికి కారణమైన అసలైన సూత్రధారులను పక్కకు నెట్టి, అటెండర్ పై నేరాన్ని మోపే ప్రయత్నాలు జరుగుతున్నాయని అమాయకులను బలిపశువును చేయొద్దని హెచ్చరించారు. ఇది రైతులకు తీవ్ర అన్యాయం మరియు వ్యవసాయ రంగంపై జరుగుతున్న దాడిగా ఆయన పరిగణిస్తున్నామని, ఇప్పటికే రైతుబంధు నిలిపివేసిన ప్రభుత్వం, ఇప్పుడు యూరియాను కూడా వంచిస్తూ



రైతులను దుర్భర స్థితిలోకి నెట్టి వేస్తోందనీ ఫైర్ అయ్యారు. కారకులపై చర్యలు తీసుకుని యూరియా సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ కోలను సునీత వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆవుల ఐలయ్య, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి,పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, నాయకులు కొలను సతీష్ గౌడ్, పెద్ద బోయిన సత్తయ్య గౌడ్,బాతరాజు రవీందర్, బొబ్బలి శివ శంకర్ రెడ్డి, అంతటి నాగరాజ్ గౌడ్, ఆగు అశోక్, మర్రి జలంధర్ రెడ్డి, మారగోని శివశంకర్ గౌడ్,పంతంగి మదనాచారి, బోలుగూరి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తనపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవం పిఏసిఎస్ ఛైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి

చిట్యాల జులై 30(సాక్ష్యం):
నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తనపై చేస్తున్న ఆరోపణలు



అవాస్తవమని వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. చిట్యాల పాల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెలిమినేడు పిఏసిఎస్ లో యూరియా అక్రమ దందా నడుస్తుందని వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. గతంలో నేను పిఏసిఎస్ చైర్మన్ గా ఎన్నికవడానికి అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన తన నామినేషన్ పత్రాలను చించివేసి నాపై కక్ష సాధింపు చర్యలకు దిగాడని అన్నారు. రాజకీయంగా ఎదుగుతున్నానని తనను రాజకీయంగా అనచి వేయాలనే కుట్రలో భాగంగా తనపై మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు చేస్తున్నారని గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉండి అధికార దుర్వినియోగాలకు పాల్పడి ఈరోజు తనను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ ని మోసం చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే దక్కుతుందన్నారు. వెలిమినేడు గ్రామానికి వస్తే రైతులందరి సమక్షంలో పిఏసిఎస్ సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేసి నిజనిర్ధారణ చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. తనపై, వెలిమినేడు పిఏసిఎస్ పై అసత్య ఆరోపణలు మానుకోకపోతే నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామాన ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం,మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,జడల చిన్న మల్లయ్య,వెలిమినేడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్లు మామిడి శ్రీరాములు,టేకుల కవితా అంజిరెడ్డి,నాయకులు అద్దెల లింగారెడ్డి,కాటం సత్తయ్య,ఏనుగు పద్మారెడ్డి,వట్టిపల్లి మల్లేష్,మెడబోయిన సత్తయ్య,మెడబోయిన యాదయ్య, సుర్కంటి నర్సిరెడ్డి,అప్పిడి సాయిరెడ్డి,చిరగొని శ్రీశైలం,అరూరి శివ,గోలి నరేష్,గోలి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకై పోరాటానికి సిద్ధం కావాలి

### జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు

కోదాడ జులై 30 (సాక్ష్యం)
ఆర్యవైశ్యులు తమ హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆర్యవైశ్యుల హక్కుల సాధనకై ఆగస్టు 3 న హైదరాబాదులో జరగనున్న వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సామాజిక సేవలో అగ్ర భాగాన ఉండే ఆర్య వైశ్యులు రాజకీయంగా ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు. రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజంలో గుర్తింపు పొందడంతో పాటు అన్ని వర్గాల వారికి సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు.
రాష్ట్ర జనాభాలో మూడు శాతంగా ఉన్న ఆర్యవైశ్యులకు ఎన్నికలలో సీట్లను కేటాయించేందుకు ఏ రాజకీయ పార్టీ కూడా అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఆర్యవైశ్య జనాభా



దామాషాలో అన్ని రాజకీయ పార్టీలు సీట్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో వైశ్య సంఘం నాయకులు గరిన శ్రీధర్, పైడిమర్రి వెంకట్ నారాయణ ,వంగవీటి రామారావు, పైడిమర్రి నారాయణరావు, వెంపటి మధు, ఓరుగంటి ప్రభాకర్ ,నూనె నాగన్న, పురుషోత్తం ,జనార్ధన్, బండారు శ్రీనివాసరావు, ఇమ్మడి అనంత చక్రవర్తి ,వంగవీటి భరత్ చంద్ర, యాదా కిరణ్ కుమార్, కొండే రవికుమార్, ఇరుకుల చెన్నకేశవరావు,గుండా ప్రవీణ్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 30 (సాక్ష్యం న్యూస్):
జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరిపెడ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వానకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు





వచ్చే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అని నిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు, క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ మెయింటైన్ చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి సబ్ సెంటర్ ల వారిగా సిబ్బంది షెడ్యూల్ ప్రకారం వైద్య సేవలు అందించాలన్నారు, ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను మందుల స్టోర్ గదిని, పరిసరాలను పరిశీలించి చికిత్స పొందుతున్న సిబ్బందితో అందుతున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క చదువు పై ప్రత్యేక దృష్టి సారించి శ్రద్ధతో సబ్జెక్టుల వారిగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధనలో అందించాలని సూచించారు, విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభా సమర్థ్యాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సిలబస్ ను షెడ్యూల్ వారిగా పూర్తి చేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని అన్నారు. అవసరమైన పరిక్షలు నిర్ణీత సమయంలో నిర్వహించి వారి లోని సృజనాత్మకతను వెలికి తీయాలని అన్నారు, వంటశాలను, స్టోర్ గది ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని, వేడి వేడిగా పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని అన్నారు. స్టోర్ గదిని పరిశీలించి విద్యార్థులకు స్వచ్ఛమైన కూరగాలతో భోజనం సిద్ధం చేసి పిల్లలకు అందించాలని సూచించారు, అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను, సిబ్బంది హాజరు రిజిస్టర్ను తనిఖీ చేశారు, ప్రజలకు సర్టిఫికెట్లు ఇతర సేవలకు సంబంధించి సత్వరంగా వేగంగా సేవలు అందించాలని,తాసిల్దార్ కృష్ణవేణికి సూచించారు,

## అద్దె భవనాలలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలి

### వసతి గృహాలకు స్థలాలు కేటాయించాలి: బిజెపి పార్టీ ఎస్సీ ఎస్టీ ఓబీసీ మోర్చా మిర్యాలగూడ కమిటీ

### సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేత

మిర్యాలగూడ డివిజన్
జూలై 30 (సాక్ష్యం న్యూస్)
నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా పలు ప్రభుత్వ కార్యాలయాలు మరియు వసతి గృహాలు నేటికీ అద్దె భవనా లలో నిర్వహిస్తున్నారని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షుడు మండల సోములు (బొట్టు సోములు) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అమిత్ నారాయణన్ మాలింపాటి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం చాలీ చాలని స్థలంలో నడిపించడం వలన ప్రజలు అసౌకర్యానికి గురై ఇబ్బందులు పడుతున్నారని ఈ కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన వారు గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉన్నదని వారికి కనీసం మంచినీటి వసతి కాని టాయిలెట్ సౌకర్యం కానీ లేవని ఎటు వెళ్లాలన్న అర కిలోమీటర్ దూరం వెళ్లాల్సి ఉన్నదని ఇక మహిళల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. అంగట్లో అన్ని ఉన్న అల్లుడితో శని ఉన్నట్లుగా తగినంత ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటికీ తెలంగాణ ఆవిర్భవించి దశాబ్దకాలాలు అయినప్పటికీ మన పాలకులు ఉపయోగంలోకి తీసుకురావడం పై దృష్టి పెట్టకపోవడం చాలా





బాధాకరమని అన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం కాక అనేక ప్రభుత్వ కార్యాలయాలు నేటికీ అద్దె భవనా లలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల అన్నింటిది ఇదే పరిస్థితి కనుక వీటికి గాను పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు లోని ఖాళీ భవనములకు తరలించడం వలన ప్రజలకు సౌకర్యంగా అణువుగా ఉంటుందని మరియు ప్రభుత్వానికి అద్దె భారం తగ్గుతుందని అంతేకాకుండా మిర్యాలగూడ లోని ఎస్సీ ఎస్టీ బీసీ ప్రభుత్వ వసతి గృహాలకు కూడా అద్దె భవనాలలో ఉన్నాయని అద్ద భవనాలలో విద్యార్థిని విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని చాలీచాలని వసతులతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని వీటిని దృష్టిలో పెట్టుకొని పట్టణంలో ఖాళీగా ఉన్న పాత వ్యవసాయ మార్కెట్ యార్డ్ స్థలంలో సొంతభవనాలను అధునాతనంగా కట్టించి పేద విద్యార్థులకు చదువుకు అంతరాయం కలగకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మోర్చ కమిటీ కమిటీ తరఫున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మదన్మోహన్ బంటుగిరి, టి కిరణ్, కె యాదగిరి, డి రవి, డి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్‌లో స్టూడెంట్స్ కౌన్సిల్ ఎన్నికలు

మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)

నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్, మెట్ పల్లి యందు భారత దేశ ప్రజాస్వామ్య సార్వత్రిక ఎన్నికలను తలపించే విధంగా, విద్యార్థులలో ప్రజాస్వామ్య పద్ధతి, ఓటు హక్కు విలువ, నాయకత్వ లక్షణాలు






తదితర అంశాలపై అవగాహన మరియు చైతన్యాన్ని పెంపొందించేందుకు స్కూల్ స్టూడెంట్స్ కౌన్సిల్ ఎలక్షన్స్ జరగడం జరిగింది. ఈ ఎన్నికల్లో విద్యార్థులే అభ్యర్థులుగా నిలబడి, అదే విధంగా విద్యార్థులే ఓటర్లుగా పాల్గొని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ప్రక్రియను అనుసరించారు. నామినేషన్ల నుండి ప్రచారం వరకు, ఓటింగ్, ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల ప్రకటన వరకు మొత్తం ఎన్నికల ప్రక్రియను అనుభవిస్తూ విద్యార్థులు అనుభవాత్మకంగా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణలో ఎంతో నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించబడింది. విద్యార్థులలో నాయకత్వం, బాధ్యత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం వంటి గుణాల పరిపుష్టికి ఈ కార్యక్రమం దోహదపడింది. ఈ సందర్భంగా నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ ఫౌండర్ %ఠ% ప్రిన్సిపాల్ %ఎదీ% మహర్షి మాట్లాడుతూ, "ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులను భవిష్యత్తు లో ఉత్తమ సమాజ పౌరులుగా తీర్చిదిద్దడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో %ఎదీ% మహర్షి నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ ఫౌండర్ %ఠ% ప్రిన్సిపాల్, హెడ్ మాస్టర్ మద్దిరాల అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుందరీకరణతో చెరువులకు పూర్వ వైభవం... పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, సాక్ష్యం

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న చెరువుల సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులపై మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పిఏసీ ఛైర్మెన్, అరిఖపూడి గాంధీ , మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,



శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి మరియు ఇరిగేషన్ అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోగల చెరువులలో జరుగుతున్న సుందరీకరణ మరియు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, పనులలో అలసత్వం లేకుండా నిర్ణిత సమయంలో చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, మిగతా చెరువుల అభివృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించేల చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు గోపిచెరువు, చాకలిచెరువులోకి చేరుతుండటంతో కలుషితం అవుతున్నందున యుద్ధప్రాతిపదికన పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. ప్రత్యేక డైవర్షన్ ఏర్పాటుచేసి మురుగునీరు చేరకుండా చూడాలని అందుకు అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. చెరువులను సుందరీకరించి అహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ఇ శ్రీనివాస్, ఈఈ నారాయణ, డిఇ నళిని, ఎఈ లు లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, శశాంక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉసిరిక పల్లికి నేడు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రాక!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట:



శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లిలో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఉసిరిక పల్లికి విచ్చేయుచున్నారని. అనంతరం సీతారాం తండాలో గిరిజన సోదరుల తీజ్ పండుగ కార్యక్రమంలో పాల్గొంటారని శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణా గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రాజారమణా గౌడ్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో భారీ పన్ను మోసం వెలుగు – వాణిజ్య పన్నుల శాఖ తనిఖీలు

హైదరాబాద్, జూలై 30(సాక్ష్యం) :

తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ తనిఖీలలో హైదరాబాద్ లోని ఒక ప్రధానమైన ప్రైవేట్ సంస్థ అయిన కీషాన్ ఇండస్ట్రీస్ ఎల్ఎల్పీ కంపెనీ యొక్క పన్ను మోసాన్ని తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ గుర్తించింది. విశ్వసనీయ సమాచారం ఆధారంగా అధికారులు సంస్థ యొక్క ఎస్పి రోడ్, హైదరాబాద్‌లోని కార్పొరేట్ కార్యాలయం, సికింద్రాబాద్‌లోని బన్సీలాల్‌పేట్ గోదాం, మెదక్ జిల్లాలోని కలకల్ ఆటోమోటివ్ పార్క్, ముప్పిరెడ్డిపల్లి గ్రామాల్లోని తయారీ యూనిట్లపై సమన్వయంగా తనిఖీలు నిర్వహించారు.

ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, ఈ సంస్థ అసలు సరుకులు తరలించకుండా భారీ విలువ కలిగిన కాపర్ సరుకుల సప్లైకి సంబంధించి పన్ను బిల్లులు జారీ చేసినట్లు అనుమానం ఉంది. ఖాళీ వాహనాలను తెలంగాణ నుండి మహారాష్ట్రకు పంపించగా, డాక్యుమెంట్లలో మాత్రం భారీ సరుకుల రవాణా జరిగినట్టు చూపించారు. మోసపూరిత బిల్లుల మొత్తం విలువ రూ. 100 కోట్లకు పైగా ఉండవచ్చని అంచనా.

ఈ మోసం జాతీయ రహదారి ప్రాధికార సంస్థ (NHAI) ద్వారా అందిన టోల్ గేట్ డేటా విశ్లేషణ ద్వారా వెలుగులోకి వచ్చింది.

వాహనాల హల్చల్ లేని పరిస్థితిలోనూ, ఈ-వే బిల్లులపై వాటిని సరుకులతో వెళ్ళినట్టు చూపారు. సంస్థ సుమారు రూ. 33.20 కోట్లు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ITC) ను నకిలీ లావాదేవీల ద్వారా పొందినట్టు కనుగొన్నారు. ఇది తెలంగాణలో కనుగొన్న మొదటి రకం GST మోసంగా పరిగణించబడుతోంది, ఇది పన్ను ఎగవేతలో ఓ కొత్త, ప్రమాదకర ధోరణిని సూచిస్తోంది. తనిఖీల సందర్భంగా అధికారులు ఖాతా పుస్తకాలు, రిజిస్టర్లు, హార్డ్ డిస్కులు, సీసీటీవీ ఫుటేజ్ తదితర ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు.

సంస్థ డైరెక్టర్లు శ్రీ వికాష్ కుమార్ కీషాన్, శ్రీ రజనీష్ కీషాన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయమని హైదరాబాద్ కేంద్రమైన సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (CCS) డీసీపీ కి అధికారిక ఫిర్యాదు చేశారు.

ఇందుకు సంబంధించిన మరో సంఘటనలో, చార్మినార్ డివిజన్ మెహదీపట్నం-1 సర్కిల్కు చెందిన డీఎస్టిఓ మజీద్ హుస్సేన్ గారు మరో మోసాన్ని గుర్తించారు. AP29TA7213 అనే వాహనం జూన్ 2025 నుండి నిశ్చలంగా ఉన్నప్పటికీ, దానిని ఉపయోగించి అనేక ఈ-వే బిల్లులు జారీ చేయబడ్డాయి. ఇది CGST చట్టం, 2017 నిబంధనలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా, భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్లు 318, 336 ప్రకారం నేరకార్యంగా పరిగణించబడుతుంది. ఈ విషయంపై వాహన యజమానిపై మరో ఫిర్యాదు చేసి FIR నమోదు ప్రక్రియ మొదలుపెట్టారు.

మొత్తంగా, ప్రభుత్వానికి రావలసిన న్యాయమైన పన్ను ఆదాయాన్ని తప్పించేందుకు జరిగే అక్రమ చర్యలపై ప్రభుత్వం గట్టి పర్యవేక్షణ చేపట్టిందని, గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం అన్ని రకాల పన్ను మోసాలను అడ్డుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖ కృషి చేస్తుందని శ్రీమతి కె. హరిత, IAS, వాణిజ్య పన్నుల కమిషనర్, తెలంగాణ రాష్ట్రం పేర్కొన్నారు.

# వసతులు లేని పుల్లలచెరువు బీసీ వసతిగృహం : షేక్ మగ్బూల్ భాష

**అజ్ఞాతవ్యక్తుల చేతుల్లో పుల్లలచెరువు బీసీ బాలురు వసతిగృహం..?**

**ఇంచార్జీ వార్డెన్ విధినిర్వహణలో పర్యవేక్షణ శూన్యం..?**

**విద్యార్థులు రాత్రివేళలో బహిర్భూమికీ వెళ్లలంటే భయం..భయం..?**

**పాటించని మెనూ..అపరిశుభ్రంగా పరిసరాలు..?**

**నిత్యం ఇంటి నుండి విద్యార్థులు..పేర్లు హాస్టల్ లో..బయోమెట్రిక్ స్కూల్ ఆవరణలో..?**

**కొందరు లంచాగొండి వార్డెన్ ల పై క్షేత్రస్థాయిలో చర్యలేవి..?**

**తిన్నమా..పడుకున్నమా..**

**తెల్లరిందా..అన్న సామెతవలె ఈ బీసీ హాస్టల్ ..?**

**ఏడాది పాలనలో జిల్లాలో బీసీ హాస్టల్ పై కన్నెత్తి చూడని బీసీ మంత్రి..?**

బ్యూరో ఇంచార్జీ, సాక్ష్యం:

ప్రకాశంజిల్లా పుల్లలచెరువు మండల కేంద్రంలో గల ప్రభుత్వ బీసీ బాలురు గృహంలో బస చేస్తున్న విద్యార్థుల సంఖ్య 57 మాత్రమే..ఇదేందండి అని సదరు సామాజిక కార్యకర్తలు



వసతిగృహం పరిస్థితి దారుణంగా ఉంది.ఇప్పటికే హాజరు ప్రకారంగా మొత్తం విద్యార్థుల సంఖ్య 80కు పైగా చేరుకున్నప్పటికీ నిత్యం వసతి ఎవరైనా వెళ్లి పరిశీలించి,ప్రశ్నిస్తే అక్కడ జవాబు చెప్పే నాధుడే కరువు.ఎందుకంటే ఈ హాస్టల్లో రెగ్యులర్ వార్డెన్ కేటాయింపు జరగనే లేదు. ప్రస్తుతానికి ఎర్రగొండపాలెం బిసి బాలురు వసతిగృహం వార్డెన్ కు అదనపు బాధ్యతలను అప్పగించి,క్షేత్రస్థాయి అధికారులు చేతులు దులుపుకోవడంతో .. ఇన్చార్జులకు ఆడిందే ఆట..పాడిందే పాట..అన్న సామెత వల్లే ఇష్టం వచ్చినప్పుడు వెళ్లడం..రావడం అనేది వీరికి అలవాటుగా మారింది.ఇంతటితో ఆగకుండా ఏకంగా రెగ్యులర్ అటెండర్ తో లాలూచీపడి అతని స్థానంలోనే ఓ అజ్ఞాత వ్యక్తిని కేటాయించడం, అతనితో పనులు చేయించుకోవడం, నెల వచ్చేసరికి ఇష్టం వచ్చినంత పదోపరకో ఇవ్వడం ఇలా గడిచిన రెండు నెలలుగా జరుగుతూనే ఉంది. దీనికి తోడు ఈ ఇంచార్జి వార్డెన్ ఇతనికి మరొక షాడో ఇన్చార్జి అజ్ఞాత వార్డెన్ ను ఏర్పాటు చేసి విద్యార్థులను నిత్యం భయంభ్రాంతులకు గురి చేస్తుడటం గమనార్హం.అసలే ఈ హాస్టల్ ఆవరణ ప్రదేశాలన్నీ అపరిశుభ్రంగా,వసతి గదులన్నీ చెడ్డ దుర్వాసనలు వెదజిల్లుతూ,త్రాగునీటి సౌకర్యం లేకుండా,ఆరు బయటే స్థానాలు,ఆరుబయటే బహిర్భూమికి,చినుకు పడితే వర్షపు నీటితో తడుస్తున్న వసతి గదులు,సక్రమంగా పాటించని ప్రభుత్వ మెనూ లాంటి అసౌకర్యాలతో,వసతి లేని ఈ వసతి గృహంకు కొందరు అడపా దడపాగా వచ్చే క్షేత్రస్థాయి అధికారులకు విద్యార్థులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించకపోగా, పరిష్కరించక పోగా,కొందరు లంచగొండి అధికారుల విధి నిర్వహణతో మరికొందరు లంచగొండి వార్డెన్లు ఇచ్చే నెలవారీ కాసులకు కక్కుర్తి పడడంతో నిరుపేద బీసీ విద్యార్థులకు వసతి గృహాలలో సంక్షేమం కరువౌతుంది.ఇప్పటికైనా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి,జిల్లా క్షేత్రస్థాయి అధికారులు స్పందించి పుల్లలచెరువు బీసీ బాలురు వసతి గృహంలో జరుగుతున్న అవకతవకల పై సమగ్ర విచారణ చేపట్టి అజ్ఞాత వ్యక్తుల కబంధ హస్తాలలో నుండి విద్యార్థుల సంక్షేమాన్ని పరిరక్షించాలంటూ పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ ప్రకాశంజిల్లా అధ్యక్షులు " షేక్ మగ్బూల్ భాష " సాక్ష్యం దినపత్రిక ప్రతినిధికి వెల్లడించడమైనది.

# దళితుడి అనవాలును గుగూల్ గుర్తించిన..నాకు కనిపించలే : తహశీల్దారు..?

**గ్రామ పంచాయితీ పన్ను రశీదులున్నా..చెల్లదంటున్న" తహశీల్దారు "..?**

**దళితుడి వద్ద ఏ ఆధారలతో నాకు పనిలే..ఇంచార్జీ ఆశీస్సులు లేకపోతే ఎలా.."తహశీల్దారు"..?**

**ఒకే ఇంట్లో ముగ్గురికి ఇంచార్జీ ఆశీస్సులుంటే..నేనేలా అపేది..? "తహశీల్దారు"..?**

**అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తూ..దళితున్ని బెదిరింపులకు గురిచేసిన అధికారి పై చర్యలేవి..?**

బ్యూరో ఇంచార్జీ, సాక్ష్యం:

ప్రకాశంజిల్లా కురిచేడు మండల కేంద్రంలో గల నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన "కంభంపాటి.మరియబాబు" కు గడిచిన ఆరు నెలలుగా అధికార పార్టీ అండదండలు లేకపోవడంతో,పైగా ధనవంతుడు కాకపోవడంతో అగ్రవర్ణాల దోపిడికి బలైన తను అంతఃకరణ శుద్ధితో న్యాయ పోరాటం కొనసాగిస్తూనే ఉండటం గమనార్హం.వివరాల్లోకెళ్తే కురిచేడు మండల కేంద్రంలో సంధ్య వాటర్ సర్వీసింగ్ పాయింటు ద్వారా గడిచిన ఐదేళ్ల కాలంగా కుటుంబ పోషణను కొనసాగిస్తున్నాడు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామంలోని కొంతమంది అగ్రవర్ణాల కన్ను ఈ యొక్క దళితుడు కుటుంబం పై పడింది.ఇందుకు తగినంత స్థాయిలో అగ్రవర్ణాల పెద్దలు రాజకీయ అధికార మదంతో ప్రభుత్వ వ్యవస్థలను అజమాయిషి చేసుకొని ఒక్కసారిగా సూర్యుడు అస్తమించగానే అదునుగా భావించి సంధ్య వాటర్ సర్వీసింగ్ పాయింట్ ను పూకటి వేళ్ళతో ధ్వంసం చేయడం జరిగింది.దీంతో మరియబాబు తనకు జరిగిన అన్యాయం పై స్థానిక ఎమ్మార్వోకు ప్రభుత్వ స్థలం అయిన సర్వే నెంబర్ 246/2%ూ% లో 0.02సెంట్లు ఖాళీస్థలంలో తాను గడిచిన ఐదేళ్లుగా రేకుల షెడ్డు వేసుకొని అందులో కొంత భాగం కుటుంబ పోషణ కొనసాగిస్తూ, జీవనాధారానికి ముందు భాగంలో సంధ్య వాటర్ సర్వీసింగ్ పాయింట్ ఏర్పాటు చేసుకున్నానని, తాను గడిచిన మూడేళ్ల కాలంగా కురిచేడు గ్రామపంచాయతీ కార్యాలయం అధికారులకు పన్ను కూడా చెల్లించినట్లుగా తగిన రసీదులను కూడా స్థానిక ఎమ్మార్వో కు చూపించి తెలిపినప్పటికీ, ఎందుకు సంబంధించిన గూగుల్ మ్యాప్ ఫోటోలు, వీడియోలు,మొదలగు ఆధారాలను సంబంధిత రెవిన్యూ అధికారులకు,స్థానిక పోలీస్ స్టేషన్లో తాను ఫిర్యాదు చేసినప్పటికీ,స్పందించిన పోలీస్ శాఖ సంబంధిత అగ్రవర్ణాల పై ప్రాథమిక విచారణ చేపట్టి ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయడం జరిగిందని, నాకు నా కుటుంబానికి జరిగిన అన్యాయానికి న్యాయం చేయండి అంటూ ఫ్లకార్డులతో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో శాంతియుతంగా మౌన ప్రదర్శనతో నిరసనలు తెలిపినప్పటికీ స్థానిక తహసిల్దార్ కు ఇవన్నీ తనకు లేదని,తెదేపా ఇన్చార్జి అండదండలు అగ్రవర్ణాలకి మాత్రమే ఉన్నాయి కాబట్టి ఈ విషయంలో మండలం మెజిస్ట్రేట్ అయినప్పటికీ తాను న్యాయం వైపు నిలబడలేనంటూ,కావాలంటే జరిగిన సంఘటనకు నష్టపరిహారం అగ్రవర్ణాల నుండి ఇప్పిస్తానంటూ సివిల్ పంచాయతీకి నాంది పలకడం కొసమెరుపు.అయినప్పటికీ నిరుపేద దళిత నిరుద్యోగి అయిన మరియ బాబు తనకు న్యాయం కావాలంటూ భీష్మించుకొని కూర్చోవడంతో ఆఖరికి స్థానిక తహసిల్దార్ దళిత బిడ్డను అదిరింపులకు కూడా పూనుకోవడం యావత్తు దళిత సమాజం సిగ్గుపడాల్సిన పరిస్థితి కురిచేడు లో నెలకొంది. ఇప్పటికైనా జిల్లా క్షేత్రస్థాయి అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టి దళిత కుటుంబానికి రక్షణ కల్పించి,తగు న్యాయం చేయవలసిందిగా " పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా" రాష్ట్ర ఉపాధ్యక్షులు " కొత్తపల్లి విజయ్ కుమార్ " రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ విజ్ఞప్తి చేశారు.

# కార్మిక హక్కులను హరిస్తున్న పాలకులు

## ఎంసిపిఐ(యు) జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్

వరంగల్ జులై30( సాక్ష్యం న్యూస్ ) :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను



హరిస్తూ కార్మికుల శ్రమను దోచుకునే విధంగా చట్టాలను రూపొందించి పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తున్నాయని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్ ఓంకార్ భవన్ లో పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మహబూబ్ పాషా ఆధ్వర్యంలో ఆటో కార్మికులు పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ సమక్షంలో పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఎన్నో పోరాటాలలో సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చి 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల శ్రమను దోపిడీ చేయడమే పనిగా విధానాల రూపకల్పన చేస్తున్నదని గత ఎన్నికల్లో కార్మిక వర్గానికి అనేక ఆశాజనకమైన హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడడం అన్యాయం అన్నారు. ఆటో కార్మికులు తమ జీవనభృతి కోసం అప్పులు తెచ్చి ఆటోలను కొనుగోలు చేసి ప్రయాణికుల సౌకర్యార్థం ఉపయోగపడుతుంటే అనేక రకాల టాక్సీల పేరుతో వేధింపులకు గురి చేస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆటో కార్మికులకు సంవత్సరానికి 15వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఆచరణలో నేటికీ అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ట్రాన్స్పోర్ట్ రంగంలో ఉన్న కార్మిక వర్గాన్ని ఆదుకునే విధంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఎన్నికలు ఇచ్చిన హామీలను నెరవేర్చు కనీస సదుపాయాలు కల్పించే విధంగా చట్ట రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే కార్మికవర్గం అంత ఏకమై సమస్యల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మాలోత్ ప్రత్యూష ఐతమ్ నాగేష్ ఎగ్గెని మల్లికార్జున్ నలివెల రవి గణిపాక ఓదేలు తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో తెలంగాణ ఆటో ట్రాలీ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ మహబూబ్ బాషా నాయకులు ఎంఎ సలాం ఎస్ డి బాబా ఎస్.కె మదర్ ఎస్కే లతీఫ్ ఎస్ కే దస్తగిర్ దేవేందర్ శ్రీను మామ జానీ సదానందం అక్బర్ వాహేద్ సలీం రాజు కనక స్వామి బాబా ఎస్ కే అజీమ్, ఎండి హైమద్ ఎండి అంజాద్ పాషా తదితరులతో పాటు కార్మికులు ఉన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ కార్యదర్శిగా ఎన్నికైన రంగాపురం వాసి

ఖానాపురం జులై 30(సాక్ష్యం న్యూస్ ) :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం రంగాపురం గ్రామానికి చెందిన సమీర్ తెలంగాణ



యూనివర్సిటీ కార్యదర్శిగా నియమితులు అయ్యారు, ఈ కార్యక్రమంలో స్టేట్ ఆల్ యూనివర్సిటీ కన్వీనర్ జీవన్ ఆయన్ను నియమించారు, సమీర్ ప్రస్తుతం యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు వీరు గతంలో యూనివర్సిటీ జాయింట్ సెక్రటరీగా పనిచేశారు తనను తెలంగాణ యూనివర్సిటీ శాఖ కార్యదర్శిగా నియామకం చేసిన ఏబీవీపీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆయన మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను నిలబెట్టుకుంటానని అలాగే విద్యార్థుల సమస్యల పై నిరంతరం పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తానని ఎల్లప్పుడూ భరతమాత సేవలో నిమగ్నమై ఉంటానని తెలియజేశారు. సమీర్ ఎన్నిక పట్ల గ్రామ ప్రజలు ,మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సింగపూర్‌లో బిజీగా చంద్రబాబు

### వివిధ సంస్థలతో వరుస భేటీలు

### పెట్టుబడులకు పలు సంస్థల ఆసక్తి

అమరావతి,జూలై30(సాక్ష్యం): ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటనలో నాలుగో రోజున వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టె-మసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో వేర్వేరుగా సీఎం చంద్రబాబు బృందం భేటీ- అయ్యారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రీయల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరిశంకర్ నాగభూషణంలతో సీఎం చంద్రబాబు బృందం చర్చించారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటు-కు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సమావేశంలో సీఎం చంద్రబాబు వివరించారు. తమ సంస్థ నుంచి



పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామని కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు తెలిపారు. వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ- కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియెన్స్ జోన్ల ఏర్పాటు- వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్ లేతో చంద్రబాబు మాట్లాడారు. ఏపీలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సముఖత వ్యక్తం చేశారు. పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్ననతో సమాలోచనలు చేశారు సీఎం చంద్రబాబు. వివిధ ప్రాజెక్ట్‌ల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై ఃూఃఇఈ ప్రతినిధితో చర్చించారు. ఫైనాన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉన్నామని చంద్రబాబుకు ప్రతినిధి రాజీవ్ కన్నన్ వివరించారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్య ఆరోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై టెమసెక్ హెల్డింగ్స్ ప్రతినిధి దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు. వివిధ రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు తమ కంపెనీ సిద్ధంగా ఉ ందని దినేష్ ఖన్నా తెలిపారు. ఆంధప్రదేశ్‌లో వివిధ రంగాల్లో పెట్టు-బడులు పెట్టే అంశంపై ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని దినేష్ ఖన్నా హామీ ఇచ్చారు.

## ఎపి లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు

### సిట్ దాడుల్లో హైదరాబాద్ శివారులో భారీగా డబ్బు పట్టివేత

### 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదు సీజ్

హైదరాబాద్,జూలై30(సాక్ష్యం): ఆంధప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు చోటుచేసుకుంది. మద్యంకేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొత్త కోణాలు బయటపడుతున్నాయి. నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన సిట్ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రాజ్ కెసిరెడ్డి సూచన మేరకు 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ. 11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో అక్రమ మద్యం నగదు డంప్‌ను గుర్తించారు. లిక్కర్‌స్కామ్‌లో ఏ-40 వరుణ్ పురుషోత్తం నోట సంచలన నిజాలు వెల్లడయ్యాయి. అతని వాంగ్మూలం ఆధారంగా తనిఖీలు చేపట్టిన అధికారులకు భారీగా నగదు పట్టు-బడింది. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ పాత్రపైనా సిట్ బృందం విచారణ చేపట్టింది. రాజ్ కెసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ. 11 కోట్ల నగదు ఉన్న 12 అట్ట పె-÷-టటె-లను ఆఫీస్ ఫైళ్ల పేరుతో దాచినట్టు- సిట్ అధికారులు గుర్తించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన వరుణ్ పురుషోత్తమ్‌ను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏపీ మద్యం స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి వసూళ్ల బృందంలో వరుణ్ కీలక వ్యక్తి. అతడి నుంచి సిట్ అధికారులు కీలక సమాచారం రాబట్టారు. వరుణ్‌పై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో లిక్కర్ స్కామ్‌కి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. మరి కొన్ని చోట్ల సిట్ సోదాలు నిర్వహించే అవకాశముంది. వైకాపా ప్రభుత్వంలో ముఖ్య నేతల పాత్రపై కూడా సిట్‌కు కీలక సమాచారం లభ్యమైనట్టు- తెలుస్తోంది. పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్దతలకాయల పాత్ర కూడా బయటపడే అవకాశముందని సమాచారం. హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు చేసి భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ స్కాంలోవరుణ్ ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ కేసులో ఎ1గా ఉన్న కేశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వరుణ్, ఎ12 చాణక్య రూ. 11 కోట్లని 12 అట్టపెట్టల్లో దాచినట్లు- అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి భారీగా అక్రమ మద్యం డంపును స్వాధీనం చేసుకున్నారు. ఈ గెస్ట్‌హౌస్ సులోచన ఫార్మ్స్, ప్రొఫెసర్ తగల బాల్‌రెడ్డి, పేరు మీద ఉన్నట్లు- సిట్ అధికారులు గుర్తించారు. లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు దూకుడు పెంచి హైదరాబాద్ నగరంలో భారీగా సోదాలు నిర్వహిస్తున్నారు. నగదు సీజ్ చేసి వరుణ్, చాణక్యలని అదుపులోకి తీసుకుని సిట్ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఈ విచారణలో పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

## దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యం

అమరావతి,జూలై30(సాక్ష్యం): దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో గల ఎస్సీ కమిషన్ ఆఫీస్ లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం, కుల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామన్నారు. ఈ ఏడాది మొత్తం 135 ఎట్రాసిటీ- కేసులు వచ్చాయని, అదేవిధంగా 3 నెలల్లో 78 కేసులు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 13 ఎట్రాసిటీ- కేసులు వస్తే అందులో 3 కేసులు మాత్రమే నమోదు చేశారన్నారు. దీన్ని భట్టి చూస్తే అట్రాసిటీ- కేసులు వచ్చినా అధికారులు వాటిని నమోదు చేయడం లేదని అని అన్నారు. కొద్దిమంది అధికారులు కేసుల నమోదు చేయడంలో నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదు దారుడు పోలీస్ స్టేషన్ కు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలని, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి బాధలో ఉన్నవాడు తమ దగ్గరకు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సవివరమైన రిపోర్టు పంపించాల్సి ఉందన్నారు. కమిషన్ చైర్మన్‌గా విశేషాధికారాలు ఉంటాయని, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిష్కారంలో రాజీపడేది లేదన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులు

### వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు

### పెట్టుబడులతో రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కండి

### సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు

అమరావతి,జూలై30(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టు-బడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ- అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రీయల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి



నగరాల్లో ఐటీ- పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటు-కు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ- పార్కుల్లో 30-35 శాతం ఐటీ- పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టు-బడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు. మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ- కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు- వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ-, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ-, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు- చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టు-బడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టు-బడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్-ఃూఃఇఈ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్ననతో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు- చేయబోతున్న డ్రోన్ సిటీ-, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టు-బడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు. పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉ న్న -టె-మాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉ ంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు- వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీ-జీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన చంద్రబాబు సింగపూర్ పర్యటన

### నాలుగు రోజులపాటుపెట్టుబడులే లక్ష్యంగా చర్చలు

### పలు సంస్థల ప్రతినిధుల సమక్షంలో ఒప్పందాలు

### పర్యటన ముగించుకుని బయలుదేరిన బాబు బృందం

అమరావతి,జూలై30(సాక్ష్యం): పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు- అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ-, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.



గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు- అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు. మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పొరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టు-బడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టు-బడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు- సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ-, ఏఐ, ఫినటెక్, మారి-టైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు- సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టు-వాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశ పెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది. మొత్తం పర్యటనలో సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్ తో పాటు- సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సీఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్ కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సీబీఎన్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు సింగపూర్ లోని తెలుగు ప్రజలు చూపిన ఆత్మీయతకు, ప్రేమాభిమానాలకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్ నుంచి బయల్దేరిన సీఎం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెంటనే బయల్దేరి రాత్రికే విజయవాడ చేరుకోనున్నారు.

# అర్ధరాత్రి తలుపులు తట్టి నోటీసులు

### జగన్ ఫోటో ఉన్న వారందరికీ తాఖీదులు

### లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు

### వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు

### బ్రిటిషర్లకు..మీకు తేడా లేదు...వారికి పట్టిన గతే మీకూ పడుతుంది

### వైకాపా నేత మాజీమంత్రి పేర్నినాని ఘాటు విమర్శలు

అమరావతి,జూలై30(సాక్ష్యం): అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతల ఇంటి తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. మీకు ఏం పోయేకాలం వచ్చిందని, అర్ధరాత్రి నిద్రలేపి నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీసులు ఇచ్చారని, ఇంట్లో వైఎస్ జగన్ ఫోటో ఉంటే చాలు నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బ్రిటీష్ వాళ్లకు, చంద్రబాబు నాయుడుకు తేడా ఉందా? అని.. మహాత్మా గాంధీని కూడా రోడ్డు మీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా? అని అడిగారు. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది అని పేర్ని నాని అన్నారు. లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు. మీరు ఎన్ని కట్టు-కథలు చెప్పినా జంకేది లేదు. వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఎలా అయినా తిరగొచ్చు. ఆఖరికి చంద్రబాబు సతీమణి కూడా ఎన్ని కార్లయినా తీసుకుని వెళ్ళొచ్చు. పవన్ కళ్యాణ్ రైతుల ఆత్మహత్యల పేరిట పెద్ద మీటింగులు పెట్టారు. మేము అనుమతులు ఇవ్వకపోతే మీరు పర్యటనలు చేసేవారా?. ఊరేగింపులు ఎందుకు చేస్తున్నారు అని జగన్ అడిగారా?. లోకేష్ మూడు కార్లలోనే వెళ్లారా. చంద్రబాబు లెక్కపెట్టి వాహనాలు పెట్టుకున్నారు. మీరు ఇప్పుడు భయంలో ఉన్నారు. ప్రజల్లో మీపై వ్యతిరేకత పెరిగింది. జగన్ రాగానే ధైర్యం వస్తుంది.. ఆయన కోసం చస్తున్నారు. జైలు దగ్గర 10 కంటే ఎక్కువ వస్తే కేసు పెడతాం అని నోటీసు ఇచ్చారు. అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతలకు పోలీసులు తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతారు. మీకు ఏం పోయే కాలం వచ్చింది.. నిద్రలేపి నోటీ-సులు ఇస్తారా?. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీ-సులు ఇచ్చారు. ఇంట్లో జగన్ ఫోటో ఉంటే చాలు నోటీ-సులు ఇస్తున్నారు. బ్రిటీ-ష్ వాళ్లకు, చంద్రబాబుకు తేడా ఉందా. మహాత్మా గాంధీని కూడా రోడ్డుమీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది' అని పేర్ని నాని అన్నారు. వైఎస్ జగన్ మీద జనాలకు ఉన్న ప్రేమను అణగదొక్కటం మీ వల్ల కాదు. తురకా కిషోర్ వడ్డెర కులానికి చెందిన యువనేత. ఇప్పుడిప్పుడే రాజకీయం ఎదుగుతూ మున్సిపల్ చైర్మన్ అయ్యారు. విజయవాడ నుంచి ఇద్దరు ఆకు రౌడీలు మాచర్ల వెళ్లి తొడగొడితే కొన్ని పరిణామాలు జరుగుతాయి. ఎన్నాళ్లు ఆయనను జైల్లో పెట్టగలరు. మీ ప్రభుత్వం కూలేదాకా పెట్టగలరు. ఇప్పటికి ఏడాది అయ్యింది.. ఇంకొక నాలుగేళ్లు పెట్టు-కోండి. ఐదేళ్లు ఒక్క మనిషిని జైల్లో మగ్గపెడితే ఆ తర్వాత విచారణ జరగదా. పాపం పండితే అన్నీ జరుగుతాయి. మీరు ఎన్ని వేధింపులు చేసినా ఎన్నికల్లో మీ కూటమి ప్రభుత్వం కుప్పకూలటం ఖాయం. కిషోర్ కుటు-ంబంతో పాటు- ప్రతీ వైసీపీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది. చేసిన పాపం వాళ్ళు మూట కట్టుకుంటారు. మళ్ళీ చెవిరెడ్డి, బాలాజీ గోవిందప్పను తీసుకువచ్చారు. జగన్ రెడ్డికి షేర్ ఉంది.. తీసుకువచ్చాం అంటారు. జగన్ వ్యాపారాలు చేసుకోకూడదా?. ఇప్పుడు మళ్ళీ వరుణ్ అంటున్నారు. ఒంగోలు టోల్ గేట్ దగ్గర పట్టు-కున్న డబ్బులు కూడా జగన్ గారివే అనేలా ఉన్నారు. వంద రోజులు అయ్యింది.. వీళ్ళ వయసై పోయినవాళ్ళు. బెయిల్ వస్తుందని కొత్త కథ అల్లుతున్నారు. కాసేపు ఒకరకంగా.. ఇంకా కాసేపటికి మరోలా మాట్లాడుతున్నారు. అందరికీ బెయిల్ వాదనలు జరుగుతున్నాయని కేసును లైన్లోకి తెస్తున్నారు. లక్ష కోట్ల నుంచి మూడు వేల కోట్లు- అన్నారు. చివరికి లక్ష కోట్ల నుంచి 11 కోట్లకు తెచ్చారు. డబ్బాలు 12 అంటే.. కోట్లు- 11 అంట.. మిగతా కోటి ఎవరు నొక్కేసినట్లు-. అసలు ఫైనల్ ఛార్జ్ షీట్ వేస్తారో లేదో కూడా తెలియదు. అసలు ఆ డబ్బులు ఎవరివి. అంత లిక్కర్ కింగ్ ఇన్నాళ్లు 11 కోట్లు- వాళ్ళ దగ్గర పెడతారా' అని మాజీ మంత్రి ప్రశ్నించారు. వైఎస్ జగన్ మీలా నేరం చేసి ఉంటే వీళ్లను ఇండియాలో ఉ ంచుతారా. మీరు శ్రీనివాస్ ను అమెరికా పంపినట్లు- పంపరా.. రెండు వేల కోట్ల రూపాయల లెక్కలు చూపని డబ్బు చంద్రబాబు పీఏ దగ్గర దొరికిందని ఇన్కంటాక్స్ అధికారులు నోటీ-సులు ఇచ్చారు. మళ్ళీ చంద్రబాబు పీఏ విదేశాలకు వెళ్లిపోయారు. చంద్రబాబు సీఎం



కాగానే వచ్చి ఉద్యోగం చేరాడు. మీకు మూటలు మోసాడు కాబట్టి వెంటనే ఉద్యోగం ఇచ్చారు. మేము లిక్కర్ పాపం చేసి ఉంటే వీళ్ళందరూ ఎప్పుడో దేశం దాటి ఉండేవారు. మేము కూడా పంపేవాళ్ళం కదా. మేం ఏదైనా ఫేస్ చేస్తామని ఉ న్నాం. జగన్ కు బాధ్యత లేదు కాబట్టి బెంగుళూరు వెళ్ళి వస్తున్నారు. మీకు అన్నీ బాధ్యతలు ఉన్నాయి, మీరు ఎందుకు హైదరాబాద్ వెళ్తున్నారు. జగన్ రెడీగానే తాడేపల్లిలో ఉంటాను అని చెప్పారు కదా?' అనిపేర్ని నాని పేర్కొన్నారు.

## మీసాల కోటయ్య మృతి పట్ల సంతాపం



కోదాడ జులై 30( సాక్ష్యం) మునగాల మండలం నరసింహాపురం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు మీసాల కోటయ్య అనారోగ్యం తో చిన్న వయసులో మరణించడం వారి కుటుంబానికి తీరని లోటని కోదాడ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. బుధవారం నరసింహపురం లోని మృతుని పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి 5000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు,గ్రామస్థులు పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

కోదాడ జులై 30 (సాక్ష్యం ) కోదాడ పట్టణంలోని రోషమ్మ గారి వీధిలో శ్రీ రామచంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో నేడు గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యశాల మేనేజర్ శెట్టి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. షుగర్ బీపీ థైరాయిడ్ అంటువ్యాధులు కాలేయం గుండె వ్యాధులకు వైద్య శిబిరంలో డాక్టర్ కోలా యశ్వంత్ ఎంబిబిఎస్ ఎండి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేయనున్నట్లు తెలిపారు ల్యాబ్ టెస్టులపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు కోదాడ పరిసర ప్రాంత ప్రజలు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత




చౌటుప్పల్ జులై 30 (సాక్ష్యం ) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ చౌరస్తా లో అక్రమంగా తరలిస్తున్న 9 ఆవులను పోలీసులు తనిఖీల్లో పట్టుకున్నారు. చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 7:30 గంటలకు పెట్రోల్ మొబైల్- %శ్రీ% వలిగొండ ఎక్స్ రోడ్ దగ్గర వాహనాలు తనిఖీలు చేస్తుండగా టీజీ 29 టీ 3993 నెంబరు గల బొలెరో వాహనం లో 9 ఆవులను హైదరాబాదులోని బహుదూర్ పూర్ కు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని అన్నారు. బొలెరో డ్రైవర్ సందీప్ తండ్రి సైదులు (29) ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

### సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా

## కార్యవర్గ సభ్యునిగా పల్లె శేఖర్ రెడ్డి



చౌటుప్పల్ జులై 30 (సాక్ష్యం) కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) యాదాద్రి భువనగిరి జిల్లా 4 వ మహాసభ జూలై 29న వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ మహాసభలో యాదాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులుగా పల్లె శేఖర్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత 25 సంవత్సరాల నుండి విద్యార్థి సంఘం, చౌటుప్పల్ మున్సిపాలిటీ శాఖ కార్యదర్శిగా, చౌటుప్పల్ మండల పార్టీ కార్యదర్శిగా సేవలను అందించాలని అన్నారు . పార్టీ జిల్లా నాయకత్వం తన సేవలను గుర్తించి జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక చేయడం జరిగిందని, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తూ.. పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్ల వెంకట్ రెడ్డి కి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కి, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డికి, గోదా శ్రీరాములుకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన హౌసింగ్ శాఖ అధికారులు



నారాయణఖేడ్, జులై 30( సాక్ష్యం న్యూస్ ) నారాయణఖేడ్ నియోజకవర్గానికి నూతన సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. ఉమా హారతికి హౌసింగ్ శాఖ అధికారులు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హౌసింగ్ డీఈఈ సతీష్ తివారి, అసిస్టెంట్ ఇంజినీర్లు సత్యనారాయణ, వంశీ, అంకుష్‌లు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల పురోగతి, ఎదురవుతున్న సమస్యలపై అధికారులు సబ్ కలెక్టర్‌కు సమగ్రమైన వివరాలు అందించారు. అనంతరం సబ్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ..ఇల్లు అనేది ప్రతి కుటుంబానికీ మౌలిక అవసరం. ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులంతా కృషి చేయాలని, ఎటువంటి సమస్యలుంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## ఘనంగా సోను సూద్ జన్మదిన వేడుకలు



నారాయణఖేడ్ జులై 30( సాక్ష్యం న్యూస్ ) ప్రముఖ సామాజిక సేవాకర్త డి ఓం ప్రకాష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా సోనుసూద్ 52వ జన్మదిన వేడుకలు జరపడం జరిగింది భారతీయ నటుడు చలనచిత్ర నిర్మాత మోడల్ మానవతావాది మరియు పరోపకారి కోవిడ్ సమయంలో అనేకమందిని సహాయం చేసినటువంటి గొప్ప మనసున్న వ్యక్తి సోను సూద్ అని ఓం ప్రకాష్ కొని ఆడారు ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ శ్రీను రమేష్ సుశీల్ కుమార్ పల్లె పాండు తదితరులు పాల్గొన్నారు.

### జీవన ఉపాధి

## కోల్పోయిన గిరిజన పాడి గేదె రైతు

సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తాండ పంచాయతీ పరిధిలోని తౌరియా తండాలో జరుపుల భీమాకు చెందిన పాడి గేదె అనారోగ్యంతో మృతి చెందింది. గిరిజన రైతు పాడి గేద పాలతో జీవనం సాగిస్తాడు. సుమారు పాడి గేదె విలువ1,20,000 ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ సకాలంలో వైద్యం అందక గేద మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తనకు సహాయం, ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## ప్రతి మహిళకు రూ.2500లు ఇవ్వాలి

సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్



కోదాడ జూలై 30( సాక్ష్యం) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ప్రతి మహిళకు నెలకు రూ.2500 పథకం ఇప్పటికైనా అమలుచేయాలని కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురంకు చెందిన సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలు నామమాత్రంగా అమలువుతున్నాయన్నారు. స్థానిక ఎన్నికల సమయంలో ప్రతి మహిళకు నెలకు రూ.2500 పథకం తెరమీదకు తెచ్చి మళ్లీ ఓట్లు దండుకునే ప్రయత్నాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. చిత్తశుద్ధితో అన్ని పథకాలు అమలుచేయాలని కోరారు

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్




కోదాడ జూలై 30( సాక్ష్యం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో గల వ్యవసాయ మార్కెట్ వద్ద ఆటో డ్రైవర్లకు ద్విచక్ర వాహన దారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరంగా కఠినంగా ఉంటామన్నారు. హెడ్ కానిస్టేబుల్ నరహరి, కానిస్టేబుల్ మోహన్ రావు, చలపతి రెడ్డి, సంజీవరావు పాల్గొన్నారు.

### ఉరుమడ్ల గ్రామంలో

## కాంగ్రెస్ పార్టీలోకి వలసలు



చిట్యాల జూలై 30బీ(సాక్ష్యం) చిట్యాల మండలము ఉరుమడ్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య ఆయన సోదరుడు సైదులు బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి హైదరాబాదులో ఆయన నివాసంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి జలపాల శ్రీను కురుపాటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు తమ్మర సాయి మందిరం 8వ వార్షికోత్సవ వేడుకలు



కోదాడ జులై 30( సాక్ష్యం) కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర సాయి మందిరములో నేడు 8వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కమతం ప్రసాద్ బుధవారం తెలిపారు. నేడు ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో పాటు దాతల సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు వివరించారు. సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



చౌటుప్పల్ జులై 30 (సాక్ష్యం ) చౌటుప్పల్ మున్సిపాలిటీ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు భీమగొని శ్రీరాములు గౌడ్ - అండాలు దంపతుల కూతురి వివాహం బుధవారం పట్టణ కేంద్రం లోని ఎస్ఎంరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగింది ఇట్టి వివాహ వేడుకకు మాజీ మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటు చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షులు వెంకటరెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ముటుకల్లోజు దయాకర్ చారి, ఉడుగు మల్లేశం గౌడ్,బాలరాజు కురుమ, గోవర్ధన్ రెడ్డి, తొర్పునూరి నరసింహ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ,తొర్పునూరి మల్లేష్ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పంట చేనులో పురుగు నివారణకై రైతులకు సూచనలు

– జిల్లా వ్యవసాయ అధికారి ఆజ్మీర శ్రీనివాసరావు



సాక్ష్యం న్యూస్ జులై 30 దంతాలపల్లి ప్రతినిధి దంతాలపల్లి మండలంలోని ఆగపేట గ్రామ శివారులో గల పత్తి చేలను తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గుగులోతు బట్టు నాయక్ తో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి ఆజ్మీర శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి పంటలో వచ్చే రసం పీల్చే పురుగు,పొగాకు లద్దె పురుగు,గులాబీ రంగు పురుగు నివారణకై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని పి.వాహిని,ఏవో టెక్నికల్ రాజు,శ్రీదేవి వ్యవసాయ విస్తరణ అధికారులు ఇరుగు ఉదయ్ కిరణ్, మురహరి దీక్షిత్ కుమార్ స్థానిక రైతులు ఉపేందర్, మురళి, నరేష్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లి మహాత్మ జ్యోతి పూలే స్కూల్ పరిశీలన

– ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్






సాక్ష్యం న్యూస్ జులై 30 దంతాలపల్లి ప్రతినిధి మండలం కేంద్రంలోని మహాత్మా జ్యోతి పూలే స్కూల్ ని బుధవారము ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ సందర్శించినారు. ఈ సందర్భంగా తరగతి గదులను,వంటశాలను,పరిసర ప్రాంతాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి అనంతరం విద్యార్థులకు అందించే భోజనాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసి వైస్ చైర్మన్ తొర్రూర్ దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్, ఎంపీఓ అప్సర్ పాషా, లింగారెడ్డి, పొన్నొటి బాలాజీ, మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న, బొల్లు వీరన్న యువజన నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సహాయ కార్మిక అధికారి బాధితులు ఎందరో

– విచారణలో వెల్లడించిన బాధితులు





నారాయణఖేడ్, జులై 30 (సాక్ష్యం న్యూస్) అవినీతి ఆరోపణలతో దీర్ఘకాలం సెలవులపై ఇంటికి వెళ్లిన నారాయణఖేడ్ సహాయ కార్మిక అధికారి గిరిరాజు మరియు జూనియర్ అసిస్టెంట్ సాయులు,అటెండర్ నర్సింలపై విచారణ నిమిత్తం బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు నారాయణఖేడ్ కార్మిక కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా బాధితులు తమ గోడును అధికారికి విన్నవించారు. ఖేడ్ కు చెందిన షఫీ తన భార్య మెటర్నిటి పథకం డబ్బులు రూ,30,000 ల కోసం ఏడాదిగా కార్యాలయం చుట్టు తిరుగుతున్నానని,2 వేల రూపాయలు లంచం కూడ ఇచ్చానని,మాసన్ పల్లికి చెందిన సాయులు 2000/- లు,ఖేడ్ కు చెందిన వాహిద్ 1000/-లు, చల్లగిద్ద తాండాకు చెందిన %ఎ%.బుజ్జీభాయి 2000/-లు, శాంతిభాయి 2000/-లు దామరగిద్దకు చెందిన పి.బుజ్జీభాయి 1000/-లు, పంచగామాకు చెందిన సతీష్ 2000/-లు, పులుకుర్తికి చెందిన సురేఖ 3000/-లు,ఖేడ్ కు చెందిన చామకూర సురేష్ 1500/- లు ఇలా అనేకమంది వద్ద నుండి సహాయ కార్మిక అధికారి గిరిరాజు,జూనియర్ అసిస్టెంట్ సాయులు, అటెండర్ నర్సింలులు తీసుకున్నట్లు విచారణ అధికారి ముందు బాధితులు తమ గోడు తెలుపుకున్నారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ..జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విచారణకు రావడం జరిగింది అన్నారు. అధికారి మరియు సిబ్బంది మూలంగా ఇబ్బందులకు గురవుతున్న వారి పిర్యాదులు తెలుసుకున్నామని నివేదికను జిల్లా కార్మిక అధికారికి అందజేస్తామని తదుపరి చర్యలు వారే తీసుకుంటారు అన్నారు.

### సికింద్రాబాద్‌లో ఘనంగా

## కందాడి నాగేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు





సికింద్రాబాద్, జూలై 30( సాక్ష్యం) సికింద్రాబాద్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కందాడి డి నాగేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు మధ్యన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి, పోచయ్య యాదవ్, శ్రీనివాస్ చారి తదితరులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### మొదటి విడత లక్ష రూపాయలతో

## లబ్ధిదారులలో రెట్టింపైన ఉత్సాహం

– ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదవాడి కల నిజమవుతోంది.. ప్రభుత్వ విప్





సాక్ష్యం న్యూస్ జులై 30 దంతాలపల్లి ప్రతినిధి దంతాలపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాలో జమ కావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ...పేద ప్రజలకు న్యాయం చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఆశీర్వాదం కొత్త ఉత్సాహాన్ని ఇస్తోందని అన్నారు. ఇల్లు కట్టడం అంటే కేవలం ఇటుకలు గోడలే కాదు అది ఒక కుటుంబానికి ఆత్మగౌరవం, భవిష్యత్ భద్రతని, పేదవాడి కల నిజమవుతోందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం సంకల్ప బద్ధంగా పనిచేస్తోంది. బడుగు, బలహీన వర్గాల ఆకాంక్షలకు ఈ ఇండ్ల పథకం సమాధానంగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో పర్మి విజయ, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకన్న,తొర్రూర్ ఏఎంసీ దంతాలపల్లి మండల పార్టీ అధ్యక్షులు బట్టు నాయక్, లింగారెడ్డి, పొన్నొటి బాలాజీ, ఆది ఎంపిటిసి నెమ్మది యాకన్న, బొల్లు వీరన్న,యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్లుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారి కల సాకారం

- పండగ వాతావరణంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ : ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి
- రేషన్ కార్డుతో సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, జులై 30 సాక్ష్యం న్యూస్** అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతోపాటు, గృహలక్ష్మి పథకంతో అర్హులైన వారందరికీ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తుందని చెప్పారు. అదేవిధంగా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇవ్వడమే కాకుండా గతంలో వారు తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేసి వారికే అండగా నిలిచిందన్నారు. యువత కోసం దాదాపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని గుర్తు చేశారు. ప్రతి పేదవాడు నాణ్యమైన సన్న బియ్యం తినాలని ఆలోచనతో రేషన్ కార్డు కలిగిన పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని చెప్పారు. మిగిలిన పెండింగ్ స్కీం లను కూడా ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి బీసీలకు రిజర్వేషన్ల కోసం కృషి చేస్తున్నారని ఇందుకోసం కేంద్రంపై ఒత్తిడి కూడా తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఇప్పుడు ఖిల్లా ఘనపూర్ లో 3489 మంది లబ్ధిదారులతో 520 కొత్త రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం దాదాపు 10 ఏళ్లపాటు రేషన్ కార్డులను ఇవ్వడం విస్మరించిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని దీనికి లాస్ట్ డేట్ అనేది లేదని ఎప్పుడైనా అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. రేషన్ కార్డులు ఉన్నవారికి ప్రభుత్వ పథకాలను పొందడానికి సులువు అవుతుందని, కాబట్టి పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియతో పేదలు ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న వారికి లబ్ధి చేకూరనుందని చెప్పారు. సంక్షేమ పథకాల లబ్ధి పొందడానికి రేషన్ కార్డు అవసరం కాబట్టి ఇప్పుడు రేషన్ కార్డుల పంపిణీ ద్వారా కార్డులు తీసుకున్న వారందరూ ప్రభుత్వ పథకాలను పొందవచ్చని కలెక్టర్ గుర్తు చేశారు. అందులో భాగంగానే ఈరోజు ఖిల్లాఘన్పూర్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, ఖిల్లా ఘన్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు విజయ్, దివ్యాంగుల సంఘం అధ్యక్షులు రమేష్, సింగిల్ విండో చైర్మన్ మురళీధర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల కేసీఆర్ పాలనలో పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వలే

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి






**దేవరకద్ర జులై 30 సాక్ష్యం న్యూస్** గత పదిహేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు ఇండ్లు గాని రేషన్ కార్డులు కానీ ఇవ్వలేదని తమ ప్రభుత్వం వచ్చాకనే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద మున్సిపాలిటీ చెందిన లబ్దిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి పాల్గొన్నారు. అంతకుముందు ఎస్సీ వాడలో తెలుగు వాడలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కై ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. తదుపరి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల అప్పులకు, మిత్తిలు కట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు, మహిళలకు ఫ్రీ జర్నీ, 2 లక్షల పంట రుణమాఫీ, 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల తో పాటు రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు, ఈ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడం లేదని ఆయన ప్రశ్నించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ, పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు, పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుందన్నారు, అప్పుడు కానీ, ఇప్పుడు కానీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర పక్రియ అని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి, రేషన్ షాప్ ల ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం ఇస్తున్నామని ఆయన తెలిపారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయని త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తుందని, రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు విభిన్న పథకాలకు శ్రీకారం చుట్టి ముందుకెళ్తుంటే, మతిభ్రమించి అధికార దాహంతో కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతూ పశువులా ప్రవర్తిస్తున్నాడని కేటీఆర్ తీరుపై ఆయన మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇందిరమ్మ ఇల్లు కూడా లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తదనంతరం కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ది దారులకు చెక్కులను లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి మార్కెట్ చైర్మన్ కథలయ్య దేవస్థానం చైర్మన్ నర్సింహారెడ్డి మాజీ జెడ్పిటీసి లక్ష్మీకాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫరూక్ అలీ గోవర్ధన్ రెడ్డి అంజన్ కుమార్ రెడ్డి రాంపందు గౌని రాము బాలస్వామి జవహర్ కొన రాజశేఖర్ కిరణ్ రామస్వామి రామాంజనేయులు కొండల్ చందు గౌడ్ అర్జున్ చారి రఘువర్మ చెన్నయ్య తాహ సిల్దార్ కృష్ణయ్య ఎంపీడీవో శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు సీత నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి సాదించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జులై 30 (సాక్ష్యం న్యూస్)** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్, వివిధ మండలాల ఎం పి డి ఓ లు, పి డి హౌసింగ్, ఏ ఇ లు, మునిసిపల్ కమిషనర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ఒక్కో మండలం వారీగా పై అంశాల అమలు, సాధించిన ప్రగతి గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో అలసత్వము వహించ రాదని, క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశంతో పని చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో లబ్దిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్ లో ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, వారికి ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంజూరు అయి సాంక్షన్ ఉత్తర్వులు యిచ్చిన ఇండ్లలో లబ్దిదారులు త్వరగా మార్కింగ్ చేసుకొని బేస్ మెంట్ స్టార్ట్ చేసి పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సుముఖంగా లేని లబ్దిదారుల నుండి లిఖిత పూర్వకంగా తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు జాబితా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలను పాటిస్తూ, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ పెండింగ్ ఉన్నవో, స్థానిక శాసనసభ్యులు, కమిటీ సభ్యుల తో మాట్లాడి పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాదులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు ఎం.పి.డి.ఓ, ఎం.పి.ఓ లు గ్రామ పంచాయతీలలో సిబ్బందితో డ్రై డే యాక్టివిటీస్, రోజు వారీగా సమీక్షలు నిర్వహించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని అన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా చూడాలని, కలెక్టర్ అన్నారు.ఎం.పి.డి.ఓ లు, స్థానిక తహసిల్దార్ లు స్థానిక హాస్టళ్ళను, పాటశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, వంట వండే విధానంపై, చుట్టూ పరిసరాల పరిశుభ్రతపై, విద్యార్థుల ఆరోగ్య పరిస్తితులపై అభ్యసన సామర్థ్యాలపై ఒకటికి రెండు సార్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి ప్రత్యేక అధికారులకు నివేదికలు పంపలన్నారు.విపత్తు నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకొని సంసిద్దంగా ఉండాలి. జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, సమన్వయంతో ముందు జాగ్రత్త చర్య లు చేపట్టాలని అందుకు సంబందించిన ప్రణాళికలతో సంసిద్దంగా ఉండాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్.పి.సీ ఈ ఓ పురుషోత్తం, వివిధ మండలాల ఎం.పి.డి.ఓ లు, హౌసింగ్ డి.ఈ, ఎ.ఈ లు, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నాచారం మెయిన్ రోడ్ వద్ద సినీ నిర్మాత, తెలంగాణ చలనచిత్ర, టీవీ, థియేటర్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్ దిల్ రాజుతో కలిసి ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**సికింద్రాబాద్, జూలై 30 (సాక్ష్యం)** నాచారం ప్రధాన రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన యూకే సినీ ఫ్లెక్స్ బుధవారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభమైంది. సినీ నిర్మాత దిల్ రాజు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి స్థానిక టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ నిర్వాహకులు %ఖఝఎ ఖబఝతీ% శుభకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌కు కొత్త సినిమా ప్రపంచం యూకే సినీప్లెక్స్ నాచారం అన్నారు. అత్యంత విలాసవంతమైన అనుభవం. వినోదానికి నూతన శిఖరం అని వారు తెలిపారు."నగరంలో వినోదానికి సంబంధించిన దృశ్యం మరో మెట్టు పైకి వెళుతోంది నాచారం హృదయంలో నూతనంగా ప్రారంభమవుతున్న %ఖఖ% సినీప్లెక్స్, ఒక విలాసవంతమైన 4-స్క్రీన్ మల్టిప్లెక్స్.ఇది కేవలం సినిమా థియేటర్ మాత్రమే కాదు ఇది ఓ అనుభూతి. అత్యాధునిక సాంకేతికతతో పాటు, అత్యుత్తమ సౌకర్యాలు కలిగిన ఈ సినీప్లెక్స్ సినిమా ప్రేమికులకు, కుటుంబాలకు ప్రీమియం అనుభవాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది అని మృదువైన సీటింగ్, ప్రీమియం రీక్లైనర్లు, సౌకర్యవంతమైన సోఫాలు, %హాఎశం% సౌండ్, లేజర్ ప్రొజెక్షన్ మరియు సిల్వర్ స్క్రీన్లు %-% ప్రతి అంశం ప్రేక్షకులను ఒక సినిమాటిక్ ప్రపంచంలోకి తీసుకెళ్లేలా రూపొందించబడింది. దీనితో పాటు, లైవ్ కౌంటర్లు, పిజ్జాలు, శాండ్విచ్లు, డెజర్టు వంటి రుచికరమైన ఫుడ్ అండ్ బివరేజెస్ కూడా అందుబాటులో ఉన్నాయి అని వారు తెలిపారు.%ఖఖ% సినీప్లెక్స్ నాచారం లో ఆగస్టు 31 నుండి ప్రజలకు అందుబాటులోకి రానుంది వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్, విద్యా స్రవంతి, సోమయాజులు తో పాటు బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేకోతపల్లిలో సొంత నిధులతో కెనాల్ క్లినింగ్ పనులకు శ్రీకారం

- రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు వేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి - టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి




**సాక్ష్యం న్యూస్ జులై 30 తొర్రూరు ప్రతినిధి** పెద్దవంగర మండలంలోని వడ్డేకోతపల్లి గ్రామంలో సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి తన స్వంత ఖర్చులతో కెనాల్ క్లినింగ్ పనులకు ప్రారంభం తెలిపారు. గ్రామ ప్రజల నుంచి వచ్చిన వినతిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బుధవారము ప్రత్యేకంగా వడ్డేకోతపల్లి గ్రామానికి చేరుకుని కెనాల్ క్లినింగ్ పనులకు కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.వడ్డేకోతపల్లి కెనాల్ నుంచి చిన్న చెరువు వరకు సాగు నీరు దిగలేని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, మురుగు, మట్టి, చెత్త తొలగించి కాలువను శుభ్రపరచే పనులను చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ..రైతుల సమస్యలే నా సమస్యలు ప్రభుత్వ సహాయం ఆలస్యం అయినా, ప్రజాప్రతినిధిగా నా బాధ్యత నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాను. కేవలం అధికారికంగా కాకుండా, వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుని ఇలాంటి పనులు చేపడతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే స్పందన, ప్రజల పట్ల గల బాధ్యతాయుత వైఖరి యశస్విని రెడ్డి నాయకత్వానికి అద్దంపడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజలకు సేవ చేయడం మా నైతిక బాధ్యత, అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానికులు ఈ పరిణామాన్ని హర్షిస్తూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరువులను నిర్దేశించిన ధరల కన్నా అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు

- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి - ఘనపురంలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ప్రతినిధి, జులై 30 సాక్ష్యం న్యూస్** బుధవారం ఖిల్లా ఘనపూర్ మండలకేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణల్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో ఎరువుల బస్తాల్ని ఎంఆర్పీ ధరల కన్నా అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని అన్నారు. ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని కలెక్టర్ వ్యవసాయధికారికి సూచించారు. రైతులకు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు ఇవ్వాలని, అవసరానికి మించి ఎరువులు ఇచ్చి లేదా కృత్రిమ కొరత సృష్టిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం వంటి ఎరువుల నిల్వలను పరిశీలించారు. అమ్మిన ప్రతి ఎరువు బస్తా పూర్తి వివరాలు రికార్డులో ఎంట్రీ చేయాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు సమయానికి విధులలో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పీహెచ్ సి లో ఈడిడి రిజిస్టర్ పరిశీలించిన కలెక్టర్ ప్రసవాలపై ఆరా తీశారు. గర్భిణీలకు పౌష్టికహారంపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణుల ఎ. ఎన్.సి పరీక్షలు సకాలంలో నిర్వహించి సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ముందు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఎంపీడీవోకు సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో వచ్చే రోగులకు తప్పనిసరిగా రక్త పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా వంటివి పాజిటివ్ రిపోర్టు వస్తె ఎలిజా పరీక్షలకు టి హబ్ కు రక్త నమూనా పంపించాలని ఆదేశించారు. పాము, కుక్క కాటుకు సంబంధించిన వ్యాక్సిన్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వైద్యులు సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం ఖిల్లాఘన్పూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ సుగుణ, ఎంపీడీవో, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# టీమిండియా స్టాఫ్ తో పిచ్ క్యూరెటర్ వాదనకు దిగాడు

## అందుకే గంభీర్ మధ్యలో కలుగ జేసుకున్నాడు

## టీమిండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ వివరణ

ఐదో టెస్టు వేదికైన ద ఓవల్ మైదానంలో భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్, పిచ్ క్యూరెటర్ ఫోర్టిస్ మధ్య కాస్త వాగ్వాదం తాజాగా జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా టీమిండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ వివరణ ఇచ్చాడు. ప్రాక్టీస్ చేస్తున్న తమ వద్దకు వచ్చిన ఫోర్టిస్ కాస్త దురుసుగా ప్రవర్తించినట్లు పేర్కొన్నాడు. నిజానికి ఐదో టెస్టు వికెట్ ను గంభీర్ అండ్ కో చూస్తుండగా, అక్కడికి వచ్చిన ఫోర్టిస్.. పిచ్ నుంచి రెండున్నర మీటర్ల దూరం ఉండాలని కాస్త ఘాటుగా చెప్పాడు. అలాగే టీమిండియా సపోర్టింగ్ స్టాఫ్ తో కాస్త వాదనకు దిగాడు. దీంతో గంభీర్ మధ్యలో కలుగ జేసుకున్నాడు. ఫోర్టిస్, గంభీర్ మధ్య జరిగిన వాగ్వాదం సోషల్ మీడియాను షేక్ చేసింది. అసలేం జరిగిందో తెలియక క్రికెట్ అభిమానులు చర్చకు దిగారు. సదరు వీడియోపై తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక క్యూరెటర్ ఫోర్టిస్ తో గంభీర్ కాస్త దీటుగా జవాబిచ్చాడు. తమకేం చేయాలో చెప్ప జాలవని గంభీర్ పేర్కొన్నాడు. నిజానికి పిచ్ ను పరిశీలించడానికి వచ్చిన టీమిండియా సభ్యులు స్పైక్ షూలు ధరించలేదు. మాములు షూలు మాత్రమే వేసుకుని వచ్చారు. దీంతో పిచ్ కు వచ్చిన ఇబ్బందేమీ లేదు. అయినప్పటికీ, ఫోర్టిస్ ఇందులో కలుగజేసుకుని భారత సభ్యులతో వాగ్వాదానికి దిగాడు. దీంతో గంభీర్ కలుగ జేసుకుని, వేలు చూపుతూ కాస్త వార్నింగ్ ఇచ్చాడు. దీంతో ఈ వివాదం మొదలైంది. మరోవైపు ఫోర్టిస్ వ్యవహార శైలిపై తాము కంప్లైంట్ చేయబోమని టీమ్ మేనెజ్మెంట్ ప్రకటించింది. ఈ వేదికపై ఇంగ్లాండ్, ఇండియా ల మధ్య మ్యాచ్ గురువారం నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటివకే సిరీస్ లో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ లో భారత్ గెలిస్తే, సిరీస్ సమం అవుతుంది. లేకపోతే, 3-1తో ఇంగ్లాండ్ సొంతం అవుతుంది. దీంతో ఈ మ్యాచ్ లో గెలుపు టార్గెట్ గా టీమిండియా బరిలోకి దిగుతోంది. మంగళవారం ప్రాక్టీస్ కు అందరి కంటే ముందుగా సాయి సుదర్శన వచ్చాడు. తొలి టెస్టు తర్వాత నాలుగో టెస్టులో చోటు దక్కించుకున్న సాయి.. చాలా సేపు సాధన చేశాడు. నాలుగో టెస్టులో ఒక అర్ధ సెంచరీతోపాటు డకౌట్ అయ్యాడు. దీంతో ఈ మ్యాచ్ లో రాణించాలని భావిస్తున్నాడు. అలాగే పేసర్ అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్ కూడా చాలాసేపు ప్రాక్టీస్ చేశారు. ఏదేమైనా ఫోర్టిస్ తో గంభీర్ సంవాదం ఒక్కసారిగా టాక్ ఆఫ్ ద టౌన్ గా మారింది.

# బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్ అవుట్!!

## ఐదో టెస్టు కోసం ఇంగ్లాండ్ జట్టు ప్రకటన

ఇంగ్లండ్ భారత్‌తో జరిగే ఐదో టెస్ట్ కోసం తమ ప్లేయింగ్ లెవెన్‌ను ప్రకటించింది. లేకపోవడం కూడా ఆశ్చర్యకరం. అదే సమయంలో, భారత జట్టు ఈ మ్యాచ్‌లో బెథెల్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్



ఆశ్చర్యకరంగా, కెప్టెన్ బెన్ స్టోక్స్ జట్టు నుంచి అవుట్ అయ్యారు. బెన్ స్టోక్స్ స్థానంలో ఓలీ పోప్ ఐదో టెస్ట్‌లో కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ప్లేయింగ్ లెవెన్‌లో స్టోక్స్ స్థానంలో యువ స్టార్ బ్యాట్స్‌మన్ జాకబ్ బెథెల్‌కు అవకాశం లభించింది. స్టోక్స్‌తోపాటు స్పిన్ ఆల్ రౌండర్ లియామ్ డాసన్ కూడా ఐదో టెస్ట్ నుంచి వైదొలిగాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు లండన్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జరుగుతుంది. ఇంగ్లండ్ ఈ టెస్ట్ మ్యాచ్ కోసం నలుగురు ఫాస్ట్ బౌలర్లను తమ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేర్చింది. ఇంగ్లీష్ జట్టులో ఒక్క స్పిన్నర్ కూడా ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. ఇంగ్లండ్ డేంజరస్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ కూడా ఐదో టెస్ట్ నుంచి దూరమయ్యాడు. అతని స్థానంలో యువ ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరాడు. మొత్తం నలుగురు ఆటగాళ్లను ఐదో టెస్ట్ నుంచి తొలగించారు. ఇందులో ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్, కెప్టెన్ బెన్ స్టోక్స్, స్పిన్ ఆల్ రౌండర్ జోఫ్రా ఆర్చర్ ఉన్నారు. వీరందరి స్థానంలో జాకబ్ బెథెల్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరారు. ఐదో టెస్ట్ కోసం ఇంగ్లండ్ ప్లేయింగ్ ఎలెవన్- జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ టంగ్.

భారత్, ఇంగ్లండ్ మధ్య టెస్ట్ సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జూలై 31న ప్రారంభమై ఆగస్టు 4 వరకు జరుగుతుంది. ఆతిథ్య ఇంగ్లండ్ సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఉంది. సిరీస్‌ను కోల్పోకుండా ఉండాలంటే టీమ్ ఇండియా ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాలి, ఒకవేళ ఈ టెస్ట్ డ్రాగా ముగిసినా సిరీస్ ఇంగ్లీష్ జట్టుకే దక్కుతుంది.

**5వ టెస్ట్ కోసం ఇంగ్లాండ్ ఆడే 11:**

జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒల్లీ పోప్ (కెప్టెన్),జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జామీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జామీ ఓవర్టన్, జోష్ టంగ్



# అగ్రస్థానంలో అభిషేక్ శర్మ, బుమ్రా, జడేజా

**ఐసీసీ టీ20, టెస్టు ర్యాంకింగ్స్ విడుదల**

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో టీమ్ ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ అగ్రస్థానంలో నిలిచాడు. ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ (814)ని వెనక్కినెట్టి ఒక స్థానం మెరుగుపర్చుకుని అభిషేక్ (829) టాప్‌లోకి దూసుకొచ్చాడు. గత ఏడాది టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న ట్రావిస్ హెడ్, ఇటీవల విండీస్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో అతను ఒక స్థానం దిగజారి రెండో స్థానానికి పడిపోయాడు.కాగా, ఐసీసీ బుధవారం టెస్టు, టీ-20 2025 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో టీమ్ ఇండియా ప్లేయర్లు అదరగొట్టారు. టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా టెస్ట్ ఫార్మాట్ లో ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్‌కు చెందిన మెహిదీ హసన్ మిరాజ్ 305 పాయింట్లతో రెండో ప్లేస్‌లో ఉన్నాడు. అతడి కంటే 117 ఎక్కువ రేటింగ్ పాయింట్లు సాధించి 422 పాయింట్లతో జడ్డూ ఫస్ట్‌లో నిలిచాడు. మూడో స్థానంలో బెన్ స్టోక్స్, నాలుగో ప్లేస్ ముల్డర్, ఐదో స్థానంలో ప్యాట్ కమిన్స్ ఉన్నారు. మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో తన కెరీర్‌లో తొలి అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేసిన వాషింగ్టన్ సుందర్, ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 8 స్థానాలు ఎగబాకి 14వ స్థానంలో ఉన్నాడు. ఈ అద్భుత ప్రదర్శనతో సుందర్ అందరి దృష్టిని ఆకర్షించాడు.ఇక, టెస్టు ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్‌ను నిలబెట్టుకున్నాడు. టీమ్ ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ మెరుగుపర్చుకుని ఏడో స్థానంలో నిలిచాడు. యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు దిగజారి ఎనిమిదో ర్యాంక్‌లో ఉన్నాడు. గిల్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ డకెట్ ఐదు స్థానాలు ఎగబాకి పదో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. కివీస్ బ్యాటర్ కేన్ విలియమ్సన్, ఇంగ్లాండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్, ఆసీస్ స్టార్ స్టీవ్ స్మిత్, దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుజా టాప్-5లో ఉన్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమ్ ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్‌లో కొనసాగుతున్నాడు. భారత పేస్ సంచలనం బుమ్రా 898 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. రబాడ, కమిన్స్, హేజిల్ వుడ్, అలీ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రవీంద్ర జడేజా ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 14వ ప్లేస్‌లో నిలిచాడు.టీమ్ ఇండియా ఎడమచేతి వాటం బ్యాటర్ అభిషేక్ శర్మ 829 రేటింగ్ పాయింట్లతో ఒక స్థానం ఎగబాకి టాప్‌లో ఉన్నాడు. ఆసీస్ బ్యాటర్ హెడ్ 814 పాయింట్లతో ఒక స్థానం దిగబాకి రెండో స్థానంలో నిలిచాడు. తిలక్ వర్మ (3), సూర్యకుమార్ యాదవ్ (6) టాప్-10 లో చోటు దక్కించుతున్నారు. యశస్వీ జైస్వాల్ 2 స్థానాలు దిగబాకి పదకొండో ప్లేస్‌లో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో కివీస్‌కు చెందిన జాకబ్ డఫ్ఫీ టాప్‌లో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి (3), రవి బిష్ణోయ్ (7) స్థానంలో నిలిచారు. టాప్-10లో వీరిద్దరూ టీమ్ ఇండియా బౌలర్లు మాత్రమే చోటు దక్కించుకున్నారు.

# ఆసియా కప్‌పై అభిమానుల ఆగ్రహం

ఆసియా కప్ 2025లో సెప్టెంబర్ 14న భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌పై పార్లమెంట్ నుంచి గల్లీ వరకు చర్చ జరుగుతోంది. అదే సమయంలో, సోషల్ మీడియా ద్వారా కూడా పాకిస్తాన్‌తో మ్యాచ్‌పై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆసియా కప్‌లో జరిగే ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని ప్రజలు అంటున్నారు. భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌పై సోషల్ మీడియాలో పలు రకాల స్పందనలు వస్తున్నాయి, భారత్, పాకిస్తాన్ మధ్య ఆసియా కప్‌లో జరిగే మ్యాచ్‌పై ప్రజల్లో చాలా కోపం ఉంది. అంశ్ అనే యూజర్ బీసీసీఐపై విమర్శలు చేస్తూ తన ఎక్స్ ఖాతాలో, పొరుగు దేశం కారణంగా తమ వారిని కోల్పోయిన వారు భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌ను ఎలా చూడగలరని రాశారు. మనం ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలి.
ప్రసారం చేసేవారికి ఒక్క రూపాయి కూడా వెళ్ళకూడదు.ఒక యూజర్ తన ఎక్స్ ఖాతాలో, మనం అందరం భారత్-పాకిస్తాన్ మ్యాచ్ చూడకూడదని నేను అనుకుంటున్నాను అని రాశారు. ఈ యూజర్, మనం మ్యాచ్ చూడకపోతే వాళ్లకు డబ్బులు ఎలా వస్తాయి ఎలా సంపాదిస్తారో చూద్దామని కూడా రాశారు. గబ్బర్ అనే వ్యక్తి ప్రభుత్వం, ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తూ, భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌పై పార్లమెంటులో ఎవరూ మాట్లాడకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. అసదుద్దీన్ ఒవైసీ (లోక్‌సభ సభ్యుడు) మాత్రమే మాట్లాడారు. ప్రతిపక్షాల నుంచి ఏమీ రాలేదు. టోస్ట్ రెండు వైపులా వెన్న రాసినట్లు ఉంది అని విమర్శించారు. ఎక్స్‌లో, మరొక యూజర్ భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను ట్యాగ్ చేస్తూ, మీరు నిజమైన దేశభక్తుడని మేము ఇప్పటివరకు అనుకుంటున్నాము, కాని భారత్ %జం% పాకిస్తాన్ ఆసియా కప్ మ్యాచ్‌పై మీ మౌనం మమ్మల్ని నిరాశపరిచింది. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? అని ప్రశ్నించారు. ఈ వ్యక్తి పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యుల బాధను వీడియో ద్వారా చూపించారు.

# కేకేఆర్ హెడ్ కోచ్ రాజీనామా

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిట్ తన పదవికి రాజీనామా చేశారు. బ్రెండన్ మెక్‌కల్లమ్ అనంతరం 2021లో కేకేఆర్ హెడ్ కోచ్ బాధ్యతలు స్వీకరించిన చంద్రకాంత్ పండిట్.. ఐపీఎల్ రహానే సారథ్యంలో బరిలోకి దిగిన కేకేఆర్ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. 14 మ్యాచ్‌లకు ఐదు మాత్రమే గెలిచిన కేకేఆర్ మరో ఏడింటిలో ఓడింది. మరో రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి.రూ. 23.75 కోట్లు పెట్టి కొనుగోలు



2024 సీజన్ టైటిల్ అందించాడు. కానీ ఈ గెలుపు క్రెడిట్ పూర్తిగా టీమ్ మెంటార్ గౌతం గంభీర్‌కు వెళ్లింది. అతను టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టడంతో చంద్రకాంత్ పండిట్ జట్టును నడిపించాడు. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌లో కేకేఆర్ దారుణంగా విఫలమైంది.విన్నింగ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను వదిలేసుకోవడం ఆ జట్టు కొంపముంచింది. అజింక్యా చేసిన వెంకటేశ్ అయ్యర్ దారుణంగా విఫలమయ్యాడు. అయితే వెంకటేశ్ అయ్యర్‌కు ఇంత ధర చెల్లించడం వెనుక చంద్రకాంత్ పండిట్ ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దేశవాళీ క్రికెట్‌లో మధ్యప్రదేశ్ హెడ్ కోచ్‌గా వెంకటేశ్ అయ్యర్ ఆటను పండిట్ పర్యవేక్షించారు.ఈ కారణంతోనే అతను వెంకటేశ్ అయ్యర్‌ను భారీ ధరకు కొనుగోలు చేశాడు. వెంకటేశ్ అయ్యర్ ఐపీఎల్ 2024 సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేసి జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. కానీ ఆ జోరును ఐపీఎల్ 2025 సీజన్‌లో కొనసాగించలేకపోయాడు.చంద్రకాంత్ పండిట్ పర్యవేక్షణలో 42 మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్ 22 విజయాలు సాధించి 18 ఓడింది. మరో 2 మ్యాచ్‌లు ఫలితం తేలలేదు. చంద్రకాంత్ రాజీనామా నిర్ణయాన్ని కేకేఆర్ ధృవీకరించింది. ఎక్స్‌వేదికగా అతనికి వీడ్కోలు పలుకుతూ ఓ పోస్ట్ షేర్ చేసింది.'చంద్రకాంత్ పండిట్ జట్టును వీడేందుకు సిద్ధమయ్యారు. ఆయన పర్యవేక్షణలోనే కేకేఆర్ ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను గెలుచుకుంది.
ఈ విజయాన్ని అందుకునేందుకు ఆయన చేసిన కృషికి మేం కృతజ్ఞులం. ఆయన నాయకత్వం, క్రమశిక్షణ జట్టుపై చెరగని ముద్ర వేశాయి. ఆయన భవిష్యత్తు మరింత బాగుండాలని కోరుకుంటున్నాం.'అని కేకేఆర్ ట్వీట్ చేసింది.చంద్రకాంత్ పండిట్ స్థానాన్ని భర్తీ చేసే కొత్త హెడ్ కోచ్ ఎవరా? అనేది కేకేఆర్ ఇంకా వెల్లడించలేదు. కానీ ఇంగ్లండ్, కేకేఆర్ మాజీ కెప్టెన్ అయిన ఇయాన్ మోర్గాన్ కొత్త హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ కూడా కేకేఆర్ జట్టును వీడుతాడనే ప్రచారం జరుగుతుంది. అతని స్థానాన్ని ప్రస్తుత మెంటార్ డ్వేన్ బ్రావోతో భర్తీ చేయాలని కేకేఆర్ మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఆస్ట్రేలియా పేసర్ జాన్ హేస్టింగ్స్ చెత్త రికార్డు

వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 టోర్నమెంట్‌లోని 14వ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో ఒక వింత సంఘటన ఎప్పటికీ గుర్తుండిపోతుంది. లీసెస్టర్‌లోని గ్రేస్ రోడ్ మైదానంలో పాకిస్తాన్ ఛాంపియన్స్, ఆస్ట్రేలియా ఛాంపియన్స్ మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఛాంపియన్స్ 10 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. అయితే, మ్యాచ్ ఫలితం కంటే కూడా ఆస్ట్రేలియా ఛాంపియన్స్ పేసర్ జాన్ హేస్టింగ్స్ వేసిన 18 బంతుల ఓవర్ గురించే పెద్ద చర్చ నడుస్తోంది. ఎందుకంటే, ఆ ఓవర్ పూర్తి కాకముందే వ ా ్య చ ్ ముగిసిపోయింది.ఆస్ట్రేలియా ఛాంపియన్స్ తరఫున 8వ ఓవర్ వేయడానికి వచ్చిన జాన్ హేస్టింగ్స్, తన బౌలింగ్‌తో క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఈ ఓవర్‌లో అతను ఏకంగా 12 వైడ్‌లు, ఒక నో బాల్ వేశాడు. అంటే, 13 ఎక్స్ ట్రా బాల్స్. మొత్తంగా అతను 18 బంతులు వేశాడు.. కానీ అందులో కేవలం 5 బంతులు మాత్రమే వేశాడు. ఆ ఓవర్ పూర్తి కాకముందే పాకిస్తాన్ ఛాంపియన్స్ జట్టు సులువుగా లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. హేస్టింగ్స్ ఈ ఓవర్‌లో 20 పరుగులు సమర్పించుకోవడమే కాకుండా, మ్యాచ్ కూడా ముగిసిపోయింది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ ఛాంపియన్స్ కెప్టెన్ షోయబ్ మాలిక్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అతని నిర్ణయం సరైనదే అని నిరూపితమైంది. ఆస్ట్రేలియా ఛాంపియన్స్ జట్టు కేవలం 74 పరుగులకే కుప్పకూలింది. మొత్తం జట్టు 11.5 ఓవర్లలోనే పెవిలియన్ చేరింది. పాకిస్తాన్ మాజీ స్పిన్ దిగ్గజం సయీద్ అజ్మల్ తన అద్భుతమైన బౌలింగ్‌తో 6 వికెట్లు పడగొట్టగా, ఇమాద్ వసీం 2 వికెట్లు తీసుకున్నాడు. కంగారూ ఛాంపియన్స్ జట్టు తరఫున బెన్ డంక్ అత్యధికంగా 26 పరుగులు చేశాడు.75 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన పాకిస్తాన్ ఛాంపియన్స్ ఓపెనర్లు ఎలాంటి తప్పు చేయలేదు. జట్టు 7.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని సాధించి ఘన విజయం సాధించింది. షర్జీల్ ఖాన్ 23 బంతుల్లో 32 పరుగులు, షోయబ్ మక్సూద్ 26 బంతుల్లో 28 పరుగులు చేసి జట్టుకు ఏకపక్ష విజయాన్ని అందించారు. అద్భుత ప్రదర్శన చేసిన సయీద్ అజ్మల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ మ్యాచ్ పాకిస్తాన్ అద్భుతమైన విజయానికి గుర్తుండిపోవడమే కాకుండా, జాన్ హేస్టింగ్స్ వేసిన 18 బంతుల ఓవర్ క్రికెట్ చరిత్రలోని అత్యంత వింత క్షణాలలో ఒకటిగా నిలిచిపోయింది.



# ఆర్‌సీబీ నుంచి విరాట్ కోహ్లీని తప్పించేందుకు భారీ స్కెచ్

**మాజీ ఇంగ్లాండ్ స్టార్ మొయిన్ అలీ సంచలన వ్యాఖ్యలు**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంఛైజీకి ఐపీఎల్ ట్రోఫీని గెలిపించడంలో విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం పాటు కెప్టెన్‌గా ఉన్నప్పటికీ, అనేక సవాళ్లను ఎదుర్కొన్నాడు. అయితే, 2019లో కోహ్లీ కెప్టెన్సీని తొలగించి, మరో ఆటగాడికి పగ్గాలు అప్పగించే ఆలోచన యాజమాన్యం చేసిందన్న సంచలన విషయాన్ని మాజీ ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ మొయిన్ అలీ ఇటీవల వెల్లడించారు. ఈ వార్త క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. ఐపీఎల్ చరిత్రలో బెంగళూరు కి 2019 సీజన్ ఒక పీడకలగా మిగిలిపోయింది. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో, జట్టు 14 మ్యాచ్‌లలో కేవలం 5 విజయాలు మాత్రమే సాధించి, పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఈ ఘోర ప్రదర్శన అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేయడమే కాకుండా, ఫ్రాంఛైజీ లోపల పెద్ద మార్పులకు, ముఖ్యంగా నాయకత్వ



మార్పుకు దారితీసేలా అంతర్గత చర్చలను రేకెత్తించింది.అప్పట్లో జట్టులో భాగమైన మొయిన్ అలీ వెల్లడించిన ప్రకారం, కోహ్లీ స్థానంలో పార్థివ్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించే విషయాన్ని ఫ్రాంచైజీ సీరియస్‌గా పరిశీలించింది. “అవును, అతడు (పార్థివ్) దాదాపు కెప్టెన్ అయ్యేవాడని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను” అని మొయిన్ అలీ ఓ మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. “గ్యారీ కిర్‌స్టన్ అక్కడ కోచ్‌గా ఉన్న చివరి సంవత్సరంలో, పార్థివ్ కెప్టెన్ కావడానికి సిద్ధంగా ఉన్నాడు. అతడికి అద్భుతమైన క్రికెట్ మెదడు ఉంది. అప్పట్లో అదే చర్చ జరిగింది” అని అలీ వెల్లడించారు. అయితే, ఏ కారణాల వల్ల ఈ మార్పు జరగలేదో మాత్రం స్పష్టంగా చెప్పలేదు. విరాట్ కోహ్లీ 2013లో డేనియల్ వెటోరి నుంచి పూర్తిస్థాయి కెప్టెన్సీ పగ్గాలు అందుకున్నాడు. 2021 వరకు అతను నడిపించాడు. ఆ తర్వాత తన పనిభారాన్ని తగ్గించుకోవడానికి కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అతని కెప్టెన్సీలో 2016లో ఫైనల్‌కు చేరినప్పటికీ, ఐపీఎల్ ట్రోఫీని గెలవలేకపోయింది. 2017లో ఎనిమిదో స్థానంలో, 2019లో మళ్ళీ అట్టడుగు స్థానంలో నిలవడంతో, కోహ్లీ నాయకత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. అతని వ్యూహాలు, తరచుగా ప్లేయింగ్ 11లో మార్పులు జట్టు అస్థిర ప్రదర్శనలకు కారణాలుగా పేర్కొనబడ్డాయి. 2021లో కోహ్లీ కెప్టెన్సీ నుంచి వైదొలగిన తర్వాత, ఫాఫ్ డు ప్లెసిస్‌కు పగ్గాలు అప్పగించింది. ఆ తర్వాత రజత్ పాటిదార్ కెప్టెన్సీలో 2025లో తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుంది. ఈ విజయంలో కోహ్లీ బ్యాట్స్‌మెన్‌గా కీలక పాత్ర పోషించాడు, యువ ఆటగాళ్లకు మార్గదర్శకుడిగా వ్యవహరించాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే ఫ్రాంఛైజీకి 18 సీజన్ల పాటు ఆడిన ఏకైక ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు.మొయిన్ అలీ చేసిన ఈ వ్యాఖ్యలు అప్పట్లో కోహ్లీ ఎదుర్కొన్న ఒత్తిడిని, అతని కెప్టెన్సీపై జరిగిన అంతర్గత చర్చలను మరోసారి తెరపైకి తెచ్చాయి. ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా, విరాట్ కోహ్లీ ఆర్‌సీబీకి ఒక ఐకాన్‌గా, అభిమానుల గుండెల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు.

సాక్ష్యం

CINEMA

హైదరాబాద్
గురువారం 31 జూలై 2025





# ‘కింగ్‌డమ్’ చిత్రంలో భావోద్వేగాలు కట్టిపడేస్తాయి

## కథానాయకుడు విజయ్ దేవరకొండ

## ‘కింగ్‌డమ్’ విషయంలో మేము మొదటి పరీక్షలో పాస్ అయ్యాము: నిర్మాత సూర్యదేవర నాగ వంశీ

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురు చూస్తున్న చిత్రం ‘కింగ్‌డమ్’. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్ ముఖ్య పాత్రలు పోషించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న ‘కింగ్‌డమ్’పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి తీసుకువెళ్ళింది. రేపు(గురువారం) ‘కింగ్‌డమ్’ ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం పాత్రికేయుల సమావేశం నిర్వహించింది.

ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. "సినిమా అవుట్ పుట్ పట్ల మేము చాలా సంతృప్తిగా ఉన్నాము. బుకింగ్స్ కి వస్తున్న అద్భుతమైన స్పందన చూసి మాకు సంతోషంగా ఉంది. తెలుగు ప్రేక్షకులు ఇస్తున్న భరోసాతోనే.. మేము సినిమా విడుదల ముందు ఇంత ప్రశాంతంగా ఉండగలుగుతున్నాము. 'జెర్సీ' సినిమా తీసిన గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్' ఇది. ఈ చిత్రంలో భావోద్వేగాలు కట్టిపడేస్తాయి. చరిత్రలో ఏ యుద్ధం చూసుకున్నా.. కుటుంబం కోసమో, పుట్టిన నేల కోసమో, ప్రేమ కోసమో ఉంటుంది. ఈ యుద్ధం కూడా అలాంటిదే. కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. సినిమా మొదలైన రెండు నిమిషాలకే ప్రేక్షకులు 'కింగ్‌డమ్' ప్రపంచంలోకి వెళ్తారు. థియేటర్ కి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం మంచి అనుభూతిని ఇస్తుంది." అన్నారు.

నిర్మాత సూర్యదేవర నాగ వంశీ మాట్లాడుతూ.. "ఈమధ్య కాలంలో సినిమాలకు ఓపెనింగ్స్ రాబట్టడం పెద్ద ఛాలెంజ్ అయిపోయింది. ఆ పరంగా చూస్తే మేము పాస్ అయ్యాము. బుకింగ్స్ బాగున్నాయి. మంచి వసూళ్లతో సినిమా ఘన విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను. ఇది పూర్తిస్థాయి యాక్షన్ చిత్రం కాదు. గౌతమ్ తిన్ననూరి శైలి ఎమోషన్స్ ఉంటాయి. అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే అంశాలతో తెరకెక్కిన గ్యాంగ్ స్టర్ డ్రామా ఇది. ఈ సినిమా కోసం సెట్స్ వేయలేదు. ఎక్కువ భాగం రియల్ లొకేషన్స్ లో షూట్ చేశాం. మా టీమ్ పడిన కష్టం మీకు తెర మీద కనిపిస్తుంది." అన్నారు.

కథానాయిక భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ.. "కింగ్‌డమ్ లో మధు అనే కథకు కీలకమైన పాత్ర పోషించాను. గౌతమ్ గారు పాత్రను అద్భుతంగా మలిచారు. విజయ్ లాంటి నటుడితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నాను." అన్నారు.

# ZEE5లో తెలుగు, హిందీ భాషల్లోకి ఆగస్ట్ 1న రాబోతోన్న ‘సట్టముమ్ నీతియుమ్’ భావోద్వేగాలతో నిండిన కోర్ట్ రూమ్ డ్రామా

ZEE5 ఎప్పుడూ కూడా డిఫరెంట్ కంటెంట్, విభిన్న చిత్రాల్ని, సిరీస్‌లను అందిస్తూ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూనే ఉంటుంది. ఇక తాజాగా తమిళంలో బ్లాక్ బస్టర్ అయిన ‘సట్టముమ్ నీతియుమ్’ ఇప్పుడు తెలుగు, హిందీ భాషల్లోకి రాబోతోంది. జూలై 18 నుంచి ఆల్రెడీ తమిళ వర్షెన్ ZEE5లో స్ట్రీమింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు తెలుగు, హిందీ భాషల్లో ఈ వెబ్ సిరీస్ ఆగస్ట్ 1 నుంచి స్ట్రీమింగ్ కాబోతోందని మేకర్లు ప్రకటించారు. శక్తివంతమైన ప్రదర్శనలు, ఉత్కంఠభరితమైన కోర్టు సన్నివేశాలు, భావోద్వేగాలతో కూడిన ఘర్షణలతో నిండిన ఈ సిరీస్ ఆగస్ట్ 1న తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ‘సట్టముమ్ నీతియుమ్’ను బాలాజీ సెల్వరాజ్ తెరకెక్కించారు. 18 క్రియేటర్స్ బ్యానర్‌పై శశికళ ప్రభాకరన్ ఈ సిరీస్‌ను నిర్మించారు. ఆగస్ట్ 1న తెలుగు, హిందీ భాషల్లోకి ఈ సిరీస్ రాబోతోన్న తరుణంలో



నటుడు శరవణన్ మాట్లాడుతూ .. ‘‘సట్టముమ్ నీతియుమ్’ కథ విన్న వెంటనే అది నా మనసును తాకింది. ఇది రెగ్యులర్ కోర్ట్ డ్రామా కాదు. ఈ కథ సామాన్యుడి బలం గురించి మాట్లాడుతుంది. ధైర్యంగా నిలబడి పోరాడే ఓ కామన్ మెన్‌ను చూపిస్తుంది. ఇలాంటి ప్రాజెక్టులో నేను భాగం అవ్వాలని కథ విన్నవెంటనే నిర్ణయించుకున్నాను. 15 ఏళ్ల తరువాత మళ్లీ ఇలాంటి ఓ శక్తివంతమైన పాత్రను పోషించాను. నన్ను నమ్మి ఈ పాత్రను ఇచ్చిన దర్శకుడు బాలాజీ సెల్వరాజ్‌కు, ZEE5 టీంకి నేను కృతజ్ఞుడను. ఈ సిరీస్ అందరినీ ఆకట్టుకుంటుంది’ అని అన్నారు.

ZEE5 Tamil and Malyalam బిజినెస్ హెడ్ , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సౌత్ మార్కెటింగ్ లాయిడ్ జేవియర్ మాట్లాడుతూ .. ‘ZEE5లో మేము నిరంతరం వినోదాత్మకంగానే కాకుండా సామాజికంగా ముఖ్యమైన కథలను కూడా అందించడానికి ప్రయత్నిస్తాము. ‘సట్టముమ్ నీతియుమ్’తో న్యాయం, సత్యం వంటి అంశాలతో సామాజిక కథను అందించాం. ఆల్రెడీ తమిళంలో మా సిరీస్‌కు మంచి ఆదరణ దక్కింది. ఇప్పుడు తెలుగు, హిందీ ప్రేక్షకుల ముందుకు మా సిరీస్ రాబోతోంది. అందరినీ మెప్పించేలా మా సిరీస్ ఉంటుంది’ అని అన్నారు. ఈ సిరీస్ ఆగస్ట్ 1 నుండి ZEE5 తెలుగు, హిందీ భాషల్లో ప్రసారం కానుంది.



# డివైన్ స్టార్ రిషబ్ శెట్టితో భారీ చిత్రాన్ని ప్రకటించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్

## సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం.36 లో కథానాయకుడిగా రిషబ్ శెట్టి

## అశ్విన్ గంగరాజు దర్శకత్వంలో ఫిక్షనల్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా

ప్రేక్షకులకు వైవిధ్యభరితమైన చిత్రాలను అందిస్తూ, వరుస ఘన విజయాలతో దూసుకుపోతోంది ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. ఇప్పుడు ఈ సంస్థ మరో భారీ చిత్రానికి శ్రీకారం చుట్టింది. 'కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్నడ అగ్ర కథానాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓ భారీ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం 'కాంతార 2' చిత్ర పనుల్లో నిమగ్నమై ఉన్న రిషబ్, ఒక ఫిక్షనల్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా కోసం సితారతో చేతులు కలిపారు. 18వ శతాబ్దంలో భారత్‌లోని అల్లకల్లోలంగా ఉన్న బెంగాల్ ప్రావిన్స్‌లో ఒక తిరుగుబాటుదారుడు ఎదిగిన క్రమం నేపథ్యంలో ఈ చిత్ర కథ ఉంటుంది. మంచి కథకుడిగా పేరు గాంచిన, ప్రతిభావంతులైన అశ్విన్ గంగరాజు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన ఓ అద్భుతమైన కథతో ప్రేక్షుకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషలలో ఏక కాలంలో చిత్రీకరించబడుతుంది. తెలుగు, కన్నడతో పాటు తమిళం, హిందీ, మలయాళం భాషల్లో విడుదల కానుంది. ప్రొడక్షన్ నెం.36 గా రూపుదిద్దుకోనున్న ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రముఖ నటీనటులు, ప్రతిభగల సాంకేతిక నిపుణులు ఈ చిత్రం కోసం పని చేయనున్నారు. కేవలం ప్రకటనతోనే భారతీయ సినిమాల్లో అత్యంత చర్చనీయాంశంగా మారిన ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఆసక్తికర విషయాలను త్వరలో నిర్మాతలు వెల్లడించనున్నారు.



# విజయ్ దేవరకొండ..కింగ్‌డమ్ నేడు విడుదల

విజయ్ దేవరకొండకు చాలా రోజుల తర్వాత మంచి ఛాన్స్ దొరికింది. పైగా ఈ సారి తన వెనక మంచి బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ దొరికింది. విజయ్ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో తీసిన మూవీ కింగ్ డమ్. జులై 31న రిలీజ్ కాబోతోంది. ఎలాంటి పోటీ– ఉండొద్దని రెండు సార్లు వాయిదా వేస్తూ వచ్చారు. వారం కిందట భారీ అంచనాలతో హరిహర వీరమల్లు.. ఇప్పుడు చల్లబడ్డాడు. వీరమల్లుపై మిక్స్ డ్ టాక్ ఉండటంతో ఆ మూవీకి ఆదరణ తగ్గుతోంది. పైగా పదిహేను రోజుల దాకా పెద్ద సినిమాలు లేవు. కింగ్ డమ్ మీద ట్రైలర్ తో భారీగా అంచనాలు పెరిగాయి. టికెట్ రేట్లు– కూడా కొంత వరకు ఏపీలో పెంచారు. కాబట్టి రేట్ల విషయంలో పెద్దగా నెగెటివిటీ– లేదు. సితార సంస్థకు బలమైన బ్యాక్ గ్రౌండ్ ఉంది. అనిరుధ్ వల్ల తమిళ్ లో మార్కెట్ ఏర్పడింది. పైగా గౌతమ్ తిన్నమూరి డైరెక్షన్ వల్ల మూవీపై పాజిటివ్ వైబ్స్ పెరిగాయి. ఇలా అన్ని రకాలుగా కింగ్ డమ్ కు మంచి వాతావరణం ఏర్పడింది. ఏ మాత్రం హిట్ టాక్ వచ్చినా వసూళ్లు భారీగా పెరుగుతాయి. అందులో నో డౌట్. పైగా గురువారం రిలీజ్ అవుతోంది కాబట్టి లాంగ్ వీకెండ్ దొరికింది. ప్రస్తుతం థియేటర్లలో వీరమల్లు, మహావతార్ ఆడుతున్నాయి. వీరమల్లు జోరు తగ్గింది. మహావతార్ ఉన్నా మాస్ ఆడియెన్స్ కింగ్ డమ్ వైపే చూస్తున్నారు. కాబట్టి కొంచెం హిట్ టాక్ తెచ్చుకున్నా విజయ్ కెరీర్ కు ఇది బూస్ట్ అవుతుంది.

# సార్ మేడమ్' మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్

## తమిళ్ లో చాలా పెద్ద హిట్ అయ్యింది. తెలుగు కూడా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉంది ప్రెస్ మీట్ లో హీరో విజయ్ సేతుపతి

వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటించిన రోమ్ కామ్ ఫ్యామిలీ



డ్రామా ‘సార్ మేడమ్’. "A Rugged Love Story" అనేది ట్యాగ్ లైన్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. ఇటివలే తమిళ్ లో విడుదలైన ఈ చిత్రం బిగ్గెస్ట్ హిట్ ని అందుకుంది. ఆగస్ట్ 1న తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహిచారు.

ప్రెస్ మీట్ లో హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఈ సినిమా తమిళ్ లో చాలా పెద్ద హిట్ అయింది. తెలుగులో కూడా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉంది. నేనెప్పుడూ హైదరాబాద్ వచ్చిన తెలుగు ప్రజలు ఎంతగానో ప్రేమ అభిమానాన్ని చూపిస్తారు. ప్రేక్షకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమాకి తెలుగు పాటలు రాంబాబు గారు చాలా చక్కగా రాశారు. వినసొంపుగా వున్నాయి. అందరూ రిలేట్ చేసుకునే కథ ఇది. ఈ సినిమా కోసం పరాటా చేయడం నేర్చుకున్నాను. రెండు నెలల కోర్స్ కూడా చేశాను (నవ్వుతూ) డైరెక్టర్ సినిమాని చాలా అద్భుతంగా తీశారు. నేను ఏ క్యారెక్టర్ చేసిన ప్రతి సినిమాని ఎంజాయ్ చేస్తూనే చేశాను. ఈ సినిమా కూడా చాలా అద్భుతమైన ఎక్స్పీరియన్స్. డైరెక్టర్ గారు ఈ కథని చాలా అద్భుతంగా రాశారు. చాలా ఎంజాయ్ చేస్తూ షూటింగ్ చేశాము. నిత్యతో వర్క్ చేయడం ఎప్పుడూ హ్యాపీగా ఉంటుంది. మేము సినిమా గురించి, కథ గురించి. పాత్రల గురించి చాలా విషయాలు చర్చించుకుంటాము. ఈ సినిమా అంతా ఒక ఫ్యామిలీ ఎట్మాస్ఫియర్ లో జరిగింది. అందరూ థియేటర్స్ లో చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు'అన్నారు.

హీరోయిన్ నిత్యామీనన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. తెలుగులో సినిమా చేసి చాలా రోజులు అయింది. అందుకే ఈ సినిమాకి తెలుగులో నేనే డబ్బింగ్ చెప్పాలని అనుకున్నాను. ఈ సినిమా విషయంలో చాలా ఆనందంగా ఉంది. విజయ్ గారితో నేను ఆల్రెడీ ఒక సినిమా కలిసి చేశాను. అదొక డిఫరెంట్ సినిమా. అందులో సైలెన్స్ చాలా ఎక్కువ ఉంటుంది. ఇందులో వైలెన్స్ ఎక్కువ ఉంటుంది (నవ్వుతూ). పాండిరాజ్ గారు అద్భుతమైన డైరెక్టర్. ఈ కథ వినగానే ఓకే చేశాను. ఇది ఒక హీరో హీరోయిన్స్ సినిమా కాదు ఒక ఫ్యామిలీ లాగా ఉండే సినిమా. ఆఫ్ స్క్రీన్ కూడా మేము అందరం ఒక ఫ్యామిలీ లాగే ఉన్నాం.

ఈ సినిమా కెమెరా వర్క్, మ్యూజిక్ ఫెంటాస్టిక్ గా ఉంటాయి. నేను నందిని ఇద్దరం కలిసి సినిమా చూసాము. చాలా ఎంజాయ్ చేసాము. తమిళ్లో సినిమా చాలా పెద్ద హిట్ అయింది. నెంబర్స్ తో పాటు అందరి మనసులో కూడా చాలా పెద్ద హిట్ అయింది. తెలుగులో కూడా అంత పెద్ద విజయం సాధిస్తుందని నమ్మకం ఉంది. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే స్టోరీ. తమిళ్ లాగే తెలుగులో కూడా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను'అన్నారు.

# ఆగస్టు 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా "థాంక్యూ డియర్" చిత్ర ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్

మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ లో కృష్ణ వంశీ వద్ద అసోసియేట్ డైరెక్టర్ గా చేసిన తోట శ్రీకాంత్ కుమార్ రచన & దర్శకత్వంలో పప్పు బాలాజీ రెడ్డి నిర్మాత గా ఆగస్టు 1వ తేదీన విడుదల అవుతున్న చిత్రం "థాంక్యూ డియర్". ఈ చిత్రంలో హీరోయిన్ గా హెబ్బా పటేల్, త్రంత మూవీ ఫేమ్ ధనుష్ రఘుముద్రి హీరోగా, రేఖ నిరోషా మరో హీరోయిన్ గా నటిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కమర్షియల్ ఎలిమెంట్స్, కట్ బ్యాక్ స్క్రీన్ ప్లే తో వరల్డ్ బర్నింగ్ ఇష్యూ గురించి వివరించిన ఈ చిత్రం విడుదల కాకముందే హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ లో ప్రత్యేక ప్రదర్శన జరగడమే కాక 15th గోవా ఇంటర్ నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో బెస్ట్ డైరెక్టర్ అవార్డ్ తో పాటు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కరెంట్ అఫ్ఫైర్స్ చే రిజిస్టర్ కాబడిన బెంగళూరు ఇండియా ఆర్ట్ అండ్ లిటలేచర్ అసోసియేషన్, వెస్ట్ బెంగాల్ వెల్రెడ్ అసోసియేషన్ నుంచి హెబ్బా పటేల్ ఉత్తమ నటిగా, డెబ్యూ ప్రొడ్యూసర్ గా పప్పు బాలాజీ రెడ్డి, సహాయ నటీనటులుగా నాగ మహేష్ , రేఖ నిరోషా అవార్డ్స్ పొందారు. ఇటీవల విడుదలైన పాటకు, ట్రైలర్ కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో రవి ప్రకాశ్, నాగ మహేష్, వీర శంకర్, ఛత్రపతి శేఖర్, మీనాకుమారి, బేబీ ప్రభావతి, బలగం సుజాత, సంక్రాంతి శ్రీనివాస్ నాయుడు, వీనిషా, వర్ధిని, పప్పు చందు తదితరులు నటించగా పిఎల్కే రెడ్డి డీఓపీగా పని చేశారు. సుభాష్ ఆనంద్ సంగీతం



అందించారు. విడుదల తేదీ దగ్గర పడిన సందర్భంగా ఈ చిత్ర బృందం ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీకాంత్ తోట మాట్లాడుతూ... "మా థాంక్యూ డియర్ చిత్ర ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ఈవెంట్ కు వచ్చిన అందరికీ నమస్కారం. చిత్ర ప్రమోషన్స్ కు మీడియా వారు మొదటి నుండి ఎంతగానో సపోర్ట్ చేస్తూ వచ్చారు. ఈ సినిమాను ప్రపంచంలో జరిగే ఒక బర్నింగ్ పాయింట్ను తీసుకొని కమర్షియల్ ఎలిమెంట్స్ తో కలిపి ఫ్యామిలీ అంతా చూసే విధంగా చేసాము. నాకు సపోర్ట్ చేసిన నిర్మాత బాలాజీ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే చిత్రంలో నటించిన నటీనటులు అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. సినిమాలో కథ ఎంత ముఖ్యమో స్క్రీన్ ప్లే కూడా అంతే ముఖ్యం. ఈ సినిమా అంతా కట్ బ్యాక్ స్క్రీన్ ప్లే లో ఉండబోతుంది. ఒక మంచి సందేశం తో అందరూ కనెక్ట్ అయ్యే విధంగా ఈ సినిమాను ఉండబోతుంది. అలాగే చిత్రానికి ఇప్పటికే ఎన్నో అవార్డులు రావడం విశేషం. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నిర్మాత బాలాజీ మాట్లాడుతూ... "మీడియా వారి అందరికీ వచ్చినందుకు థాంక్స్. ఆగస్టు 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న మా చిత్రాన్ని ప్రేక్షకులు అందరిని ఆకట్టుకుంటుంది అని అనుకుంటున్నాను. చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక బృందం అంతా సినిమాకు బాగా సపోర్ట్ చేశారు" అన్నారు.

హీరో ధనుష్ రఘుముద్రి మాట్లాడుతూ... "నన్ను మొదటి నుండి సపోర్ట్ చేస్తూ వచ్చిన మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు. నాకు తన తొలి చిత్రంలో అవకాశం ఇచ్చిన నిర్మాతకు, దర్శకునికి నా ధన్యవాదాలు. అలాగే ఈ చిత్రంలో హెబ్బా పటేల్ గారితో అలాగే రేఖా నిరోషా గారితో కలిసి పని చేయడం అనేది సంతోషకరం. ఈ సినిమా నాకు స్పెషల్ గా ఉంటుంది. ఆగస్టు 1వ తేదీన మా చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అందరికీ నచ్చుతుంది అని అనుకుంటున్నాను" అన్నారు.

హీరోయిన్ రేఖ నిరోషా మాట్లాడుతూ... "మా చిత్ర ఈవెంట్ కు వచ్చిన మీడియా వారి అందరికీ థాంక్స్. మీడియా వారితో మాట్లాడిన ప్రతిసారి నాకు ప్రత్యేకంగానే ఉంటుంది. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన నిర్మాతకు, దర్శకునికి ధన్యవాదాలు. నాతో కలిసి నటించిన ధనుష్ గారికి, హెబ్బా గారికి థాంక్స్. మా సినిమాను అందరూ ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను. ఆగస్టు 1వ తేదీన ప్రేక్షకులంతా థియేటర్లలో మా సినిమాను చూడాలని కోరుకుంటున్నాను" అన్నారు.

లైన్ ప్రొడ్యూసర్ పునీత్ మాట్లాడుతూ... "ఈ ఈవెంట్ కు వచ్చిన అందరికీ థాంక్స్. ఆగస్టు 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న థాంక్యూ డియర్ చిత్రాన్ని ప్రేక్షకులు అందరూ ఆదరిస్తారు అని కోరుకుంటున్నాను" అన్నారు.

సంగీత దర్శకుడు సుభాష్ మాట్లాడుతూ... "నాకు ఈ చిత్రానికి పని చేసేందుకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్ శ్రీకాంత్ గారికి, నిర్మాత బాలాజీ గారికి నా ధన్యవాదాలు. నాకు ఈ సినిమాకు పనిచేసే సమయంలో బాలాజీ గారు ఎంతో ఫ్రీడమ్ ఇచ్చారు. ఆ ఫ్రీడంతోనే మేము బాగా పని చేయగలిగాము. ఇటువంటి మరెన్నో సినిమాలు ఆయన చేయాలని కోరుకుంటున్నాను" అంటూ ముగించారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756